నేటి దినపత్రిక

17 వ వసంతంలోకి

# సూర్య

www.suryaa.com

వైఎస్ఆర్ కడప / అన్నమయ్య

25 గురువారం, జులై 2024 పేజీలు: 08


# యువకునిపై ఎలుగు బంటి దాడి

## తీవ్ర గాయాలు, తిరుపతికి తరలింపు



పుల్లంపేట, మేజర్‌న్యూస్ : పుల్లంపేట మండలం అనంత సముద్రం పంచాయతీ బోటి మీద పల్లి గ్రామ సమీపంలోని అటవీ ప్రాంతంలో బుధవారం యువకుని పై ఎలుగ బంటి దాడి చేయడంతో తీవ్ర గాయాలు పాలైన యువకున్ని తిరుపతికి తరలించారు. వివరాల్లోకి వెళితే బోటు మీద పలికి చెందిన విజయ్ అనే యువకుడు కట్టెల కోసం అటవీ ప్రాంతం కు వెళడంతో వెలుగబంటి దాడి చేసినట్లు సమాచారం. తీవ్రంగా గాయపడిన యువకుడు హుటాహుటిన రాజంపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా మెరుగైన చికిత్స కోసం తిరుపతికి పంపించారు. అటవీ ప్రాంతంలో ఎలుగ బంట్లు మనుషులపై దాడి చేస్తుండడంతో గ్రామస్తులతోపాటు, అటవీ ప్రాంతానికి కట్టెల కోసం, మేత కోసం వెళ్లేవారు కూడా అప్రమత్తంగా ఉండాలని పలువురు హెచ్చరిస్తున్నారు.

# ఎర్ర చందనము అక్రమ రవాణాకు పాల్పడుతున్న ముఠా అరెస్ట్



బద్వేలు, మేజర్‌న్యూస్: ఎర్ర చందనము అక్రమ రవాణాకు పాల్పడుతున్న ముఠాను అరెస్ట్ చేసిన బద్వేల్ రూరల్ పోలీసులు బద్వేలు-కడప-నెల్లూరు సరిహద్దు అటవీ ప్రాంతం నుండి ఎర్ర చందనం అక్రమంగా నరికి స్మగ్లింగ్ చేస్తున్న ముఠాలపై నిఘ బెట్టి అరెస్ట్ చేయమని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినందున జిల్లా అడిషనల్ ఎస్పీ ఎల్.సుధాకర్, మైదుకూరు డిఎస్పి వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో బద్వేల్ రూరల్ సీఐ విక్రమ సింహ ఈ విషయం పైన ఇన్ ఫార్మర్ల ద్వారా నిఘా ఉంచి బద్వేల్ రూరల్ ఎస్.ఐ రవికుమార్ వారి సిబ్బంది మంగళవారం రాత్రి గోపవరం మండలంలో పిపి కుంట సమీపంలో నెల్లూరు రోడ్డుకు దక్షిణం వైపున ఉన్న రేగమానుకుంట వద్ద గల అటవీ ప్రాంతంలో నెల్లూరు జిల్లాకు చెందిన నలుగురు ఎర్రచందనం స్మగ్లర్లు షేక్ రసూల్ సుంచనూరు గ్రామం పాలెం పెంచల ప్రసాద్ అనంతపురం గ్రామం ఆవుల పోల్ చిన్నయ్య తిమ్మా నాయుడుపేట గుద్దేటి రఘునాథరెడ్డి ఎర్రబల్లి పాలెంలను అరెస్టు చేసి అక్రమ రవాణాకు సిద్ధంగా ఉంచిన 59 ఎర్రచందనం దుంగలను రవాణా చేయుటకు ఉపయోగించిన గూడ్స్ వాహనమును ముద్దాయిలు ఉపయోగించిన రెండు మోటర్ సైకిల్లను వారి మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు బుధవారం స్థానిక రూరల్ పోలీస్ స్టేషన్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా మైదుకూరు ఎస్‌డిపిఓ మాట్లాడుతూ ఎర్రచందనం నరికిన అమ్మిన కొన్న అక్రమ రవాణా చేసిన అందుకు ఏ విధంగా సహకరించిన నాన్‌బెయిలబుల్ 6లో




నిజాయితీగా పనిచేస్తే తంటాలేనా?

ఏపీఎండీసీ అధికారికి న్యాయం చేయలంటున్న ప్రజా సంఘాల నాయకులు

ఎదిరిస్తే ఫలితం ఇంతేనా?

దోపిడీకి సహకరించకపోతే ఆటు పొట్లు తప్పవా...

ఏజియం హెచ్ఆర్డి పై కక్ష సాధింపులు ఎందుకు?

**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్‌న్యూస్:**

అవినీతికి అండగా నిలవకపోతే అధికారి ఎంత గొప్పవాడైనా, ఎంత నిజాయితీపరుడైన ప్రస్తుత పరిస్థితుల్లో ఇబ్బందులు తప్పవు. అధికారంలో ఉన్న వారి మాటలకు, నిబంధనలు విరుద్ధంగా చేసే పనులకు వత్తాసు పలకకపోతే ఎంత పెద్ద అధికారి అయినా ఇంటిదారి పట్టాల్సిందే. అలాంటి పరిస్థితి గత వైసీపీ ప్రభుత్వంల దాదాపు నాలుగు సంవత్సరాలు అనుభవించిన అధికారి, ప్రస్తుత ప్రభుత్వంలోనూ కొందరు అవినీతి అధికారుల చెప్పుడు మాటలతో ఇబ్బంది పడే అవకాశాలు మెండుగా ఉన్నాయి. ఇంతకీ ఎవరా అధికారి అనుకుంటున్నారా ఏపీఎండిసిలో ఏజీఎం హెచ్ఆర్డి జోసెఫ్. గత ప్రభుత్వం హయాంలో ఏపీఎండీసీ యండి గా వి జి వెంకట రెడ్డి వచ్చినప్పటినుండి ఏపీఎండిసి లో జరిగిన తంతు అంతా కాదు. అయితే ప్రస్తుతం ఈ అవినీతి పనులకు విజి వెంకట రెడ్డి కి అతి దగ్గరగా ఉండి ఫైల్స్ రాసిన అధికారులను వదిలి పెట్టి గత నాలుగు సంవత్సరాలుగా మాజీ ఎండి, గనుల మంత్రి చెప్పినట్టు ఫైల్స్ రాయలేదని ఎజియం హెచ్ఆర్డి జోసెఫ్ పై కక్ష కట్టి ప్రభుత్వం ఉన్నంతవరకు ఇబ్బంది పెట్టి సస్పెండ్‌లో ఉన్న జోసెఫ్‌ను సెలవుపై వెళ్ళమని ఒత్తిడి చేస్తున్నారని సమాచారం తెలియడంతో ఇదేమి విచిత్రం అంటూ పలువురు ప్రశ్నిస్తున్నారు. గత ప్రభుత్వంలో ఏపీఎండిసిలో అవినీతికి అండగా నిలుస్తూ, అందిన కాడికి దోచుకున్న అధికారులను వదిలి, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించను అని చెప్పి గత నాలుగేళ్లుగా సస్పెన్షన్ లో ఉన్న అధికారిపై ఇలాంటి ఒత్తిడి రావడం చూస్తుంటే ప్రభుత్వాలు మారినా అధికారుల తలరాత మారదనే పరిస్థితి కనిపిస్తుంది. గత ప్రభుత్వ వేధింపులతో నాలుగేళ్లు ఇబ్బందులు పడి ఇప్పుడు ప్రభుత్వం మారింది, ఇప్పుడైనా మంచి జరిగుతుంది అని ఆశించిన జోసెఫ్ ఆశలు అడియాసలు అయ్యాయని తెలుస్తుంది. గత ప్రభుత్వం జోసెఫ్ ను ఇబ్బంది పెట్టి సస్పెండ్ చేసి ఇంట్లో కూర్చో బెడితే ఈ ప్రభుత్వం ఎటువంటి విచారణ చేయకుండా సెలవు పై వెళ్ళమనడం చాలా బాధాకరం అని పలువురు విచారం వ్యక్తం చేస్తున్నారు. జోసెఫ్ పరిస్థితి పెనం నుండి పొయ్యి లో పడ్డట్టు తయారైందని, గత పాలకులకు సహకరించకపోతే ఇంట్లో కూర్చోబెట్టారని, ప్రస్తుత పాలకులు కొందరు మాటలు విని సెలవు పై వెళ్లమని చెప్పడంతో ఏం చేయాలో అర్థం కాక ఏపీఎండిసిలో ఎవరు మాట వింటే ఏమవుతుందో అర్థం కాక పలువురు తలలు పట్టుకుంటున్నారు. అధికారులకు అత్యంత విలువ నిచ్చే ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు గత ప్రభుత్వంలో ఏపీఎండిసిలో జరిగిన అవినీతిపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని, అవినీతి జరిగిన నాలుగేళ్లు సస్పెన్షన్ లో ఉన్న వ్యక్తి అవినీతిలో ఎలా పాలుపంచుకుంటాడో ఆలోచించాలని, గత పాలకుల ఆధ్వర్యంలో ఏపీఎండిసిలో జరిగిన అవినీతిలో ఎక్కడ లేని జోసెఫ్‌ని 6లో

# అందరి సహకారంతో జిల్లాను అభివృద్ధి పథంలో నడిపిస్తాం

## జాయింట్ కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన అదితి సింగ్



కడప కలెక్టరేట్ మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వ ఆకాంక్షలకు అనుగుణంగా జిల్లా కలెక్టర్, ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారుల సమన్వయ సహకారంతో, జిల్లా ప్రజల అభిమానంతో జిల్లాను అన్ని రంగాల్లో ముందుకు నడిపించేందుకు కృషి చేస్తామని.. వైఎస్ఆర్ జిల్లా నూతన జాయింట్ కలెక్టర్ అదితి సింగ్పేర్కొన్నారు. బుధవారం ఉదయం జిల్లా కలెక్టరేట్‌కు చేరుకున్న ఆమె జాయింట్ కలెక్టర్ ఛాంబర్ లో వేద పండితులు ఆశీర్వచనాలు అందించగా వైఎస్ఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్ గా బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ అతిది సింగ్ మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వ ఆశయాలు, ఆకాంక్షలకు 6లో

# చేనేత రంగానికి పూర్వ వైభవం తీసుకోస్తాం..!!

## మైలవరం టెక్స్ టైల్ పార్కు అభివృద్ధి సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి



కడప బ్యూరో, మేజర్‌న్యూస్: జిల్లాలో చేనేత వృత్తికి పూర్వవైభవం తీసుకురావడంతో పాటు.. ప్రపంచ మార్కెట్‌లో మన చేనేత ఉత్పత్తులకు మంచి గుర్తింపును తీసుకొచ్చేందుకు చర్యలు చేపడతామని. జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి పేర్కొన్నారు. బుధవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా చేనేత, జౌళి సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు నాగరాజ రావు అధ్యక్షతన జిల్లాలోని మైలవరం మండలంలో టెక్స్ టైల్ పార్కు అభివృద్ధి పనుల పురోగతిపై.. కమిటీ సభ్యులతో జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. చేనేత కుటుంబాల ఆర్థిక అభివృద్ధి కోసం చేనేత, జౌళి శాఖ ద్వారా.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతోందన్నారు. మగ్గాలనే నమ్ముకొని జీవనోపాధి పొందుతున్న జిల్లా చేనేత వృత్తిదారులను ఆదుకునేందుకు, చేనేత వృత్తిని ప్రోత్సహించడానికి దాదాపు 3000

# నూతన జేసిగా బాధ్యతలు స్వీకరించిన ఆదర్శ్ రాజేంద్రన్



రాయచోటి, మేజర్ న్యూస్: అన్నమయ్య జిల్లా నూతన సంయుక్త కలెక్టర్‌గా నియమితులైన ఆదర్శ్ రాజేంద్రన్ బుధవారం ఉదయం 10.30 గంటలకు కలెక్టరేట్ లోని తన ఛాంబర్‌లో పదవీ బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా నూతన సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆకాంక్షలకు అనుగుణంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారుల సహకారంతో జిల్లాను అన్ని రంగాల్లో ముందుకు నడిపించేందుకు కృషి చేస్తానన్నారు. అన్నమయ్య జిల్లా సంయుక్త కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించే ముందు బుధవారం జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరిని రెవెన్యూ అతిధి హౌస్ నందు మర్యాదపూర్వకంగా కలిశారు. నూతన సంయుక్త కలెక్టర్‌కు డిఆర్ఓ సత్యనారాయణరావు, వివిధ శాఖల అధికారులు మరియు కలెక్టరేట్ సిబ్బంది పుష్పగుచ్చాలతో స్వాగతం పలికారు.

# వీఆర్వో వైవి రమణకు అదనపు బాధ్యతలు



**పీలేరు మేజర్ న్యూస్** పీలేరు మండలంలోని బాలంవారి పల్లి వీఆర్వోగా వైవి రమణ పనిచేస్తున్నారు. ఇతను సచివాలయంలో రైతులకు అందు బాటులో ఉండి రైతులకు మోటేషన్లు పాస్ పుస్తకాలు క్యాస్ట్ సర్టిఫికెట్లు, ఇన్కమ్ సర్టి ఫికెట్లు కావలసిన పనులన్నీ సకాలంలో పూర్తిచేసి రైతులకు అందు బాటులో ఉంటున్నారు. ఇతనికి ఇటీవల బోడు మల్లి వారి పల్లి విఆర్ఓగా తాసిల్దార్ మహబూబ్ బాషా నియమించారు. వైవి రమణ వారానికి మూడు రోజులు బోడు మల్లె వారి పల్లి సచివా లయంలో ఉంటూ రైతులకు విద్యార్థులకు కావలసిన సర్టిఫికెట్లను రాసి ఇస్తూ సహక రిస్తున్నారు. ఈ సందర్భంగా రమణ మాట్లాడుతూ బాలంవారిపల్లి నుండి బోడుమల్లెవారిపల్లి అదనపు బాధ్యతలు చేపట్టినప్పటి నుండి రైతులకు విద్యార్థులకు కావలసిన పనులను సకాలంలో చేసి పెడుతున్నానని రెండు సచివాలయాలకు సమస్యలపై వచ్చేవారిని ఎలాంటి ఇబ్బందులు పెట్టకుండా పనులను చేస్తున్నానని ఆయన తెలిపారు.

# విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవాలి

## ఆర్జియూకేటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ విజయకుమార్




**వేంపల్లె మేజర్ న్యూస్:** విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆర్జియూకేటీ వైస్‌ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎం.విజయకుమార్ ఆకాంక్షించారు. బుధవారం ఇడుపుల పాయలోని ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీ క్యాంపస్ సెంట్రల్ లైబ్రరీలో ఒంగోలు ట్రిపుల్ ఐటీ అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభమైంది. ఈ సందర్భంగా మొదటి నాలుగు అడ్మిషన్లు పొందిన విద్యార్థులకు ట్రిపుల్ ఐటీ అధికారులు పత్రాలు అందజేశారు. వివిధ జిల్లాల నుంచి వచ్చిన విధ్యా ర్థులు, తల్లిదండ్రులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించినట్లు పరిపాలన అధికారి రవి కుమార్ తెలిపారు. రెండు రోజుల పాటు జరిగే ఈ ప్రక్రియలో మొదటి రోజు 586 మందికి పిలవగా.. 456 మంది విద్యార్థులు హజరై అడ్మిషన్లు పొందారు. ఈ పక్రియలో ఒంగోలు డైరెక్టర్ భాస్కర్ పటేల్, ఆర్కే వ్యాలీ డైరెక్టర్ కుమారస్వామి గుప్తా, అడ్మిషన్ల కన్వీనర్ ప్రొఫెసర్ అమరేంద్ర, అకాడమిక్ డీన్స్ రత్నకుమారి, రూపేష్ కుమార్, అధ్యాపకులు చంద్రారెడ్డి, రాఘవ రెడ్డి, రోజర్ బిన్ని, ఇమ్రాన్ షరీఫ్, అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

# పర్యావరణ సహితంగా గణేష్ ఉత్సవాలను నిర్వహించాలి



**రాయచోటి, మేజర్ న్యూస్:** పర్యావరణాన్ని పరిరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, పర్యావరణ సహిత, ఆరోగ్యకర ఆహ్లాదకర వాతావరణంలో వినాయక చవితి జరిగేలా ప్రజల్లో అవగాహన పెంచాలని అధికారులు నిర్ణంచారు. జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఆదేశాలతో మున్సిపల్ కమీషనర్ వాసుబాబు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయంలో బుధవారం మున్సిపల్, రెవెన్యూ, పోలీస్, ఫైర్ మరియు విద్యుత్ అధికారుల సమావేశం నిర్వహిం చారు. పర్యావరణ రహిత వినాయక చవితికి తీసుకోవలసిన నిర్ణయాలపై చర్చిం చారు. ఈ సందర్భంగా కమీషనర్, తహసీల్దార్ మాట్లాడుతూ సెప్టెం బర్‌లో జరిగే గణేష్ ఉత్సవాల నిర్వహణకు మట్టితో చేసిన ఉత్సవ విగ్రహాలను మాత్రమే వినియోగించేలా ప్రజలు చైతన్యవంతులు కావాలని పిలుపు నిచ్చారు.ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించే వారిపై ధిక్కార చర్యలు తీసుకుం టామన్నారు. త్వరలో గణేష్ ఉత్సవ మండపాల ఏర్పాటు కమిటీ సంఘ సభ్యులతో కూడా త్వరలో సమావేశము నిర్వహించి అవగాహన కల్పిస్తూ,మట్టి గణపతి విగ్రహాలు ఏర్పాటుకు ప్రోత్సహిస్తామని తెలిపారు. వినాయక ఉత్సవ విగ్రహాలను ఏర్పాటు చేసే నిర్వాహకులు కాలుష్య నియంత్రణ మండలి ఇచ్చే సూచనలను తప్పక పాటించాలన్నారు. అనంతరం పోస్టర్లు ఆవిష్కరించారు. సమావేశంలో మున్సిపల్ కమీషనర్ వాసు బాబు, తహసీల్దార్ జయన్న, ఫైర్ అధికారి వెంకటరామి రెడ్డి, అర్బన్ శ్రీహరి, విద్యుత్‌శాఖ చాన్‌బాషా, డిటి రామాంజనేయులు, లక్ష్మి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ మల్లికార్జున, నాగేశ్వరరావ్ పాల్గొన్నారు.

# ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య



**పోరుమామిళ్ల మేజర్ న్యూస్ :** మండలంలోని రంగసముద్రం గ్రామ పంచాయతీ పరిధిలోని జగనన్న కాలనీ సమీపాన ఒక చెట్టుకు చంద్రశేఖర్ అనే యువకుడు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసు కున్నాడు. బుధవారం ఉదయం ఆ పరిసర ప్రాంతాల్లో బిందెల వ్యాపారం చేసుకుంటూ ఉన్న ఇరువురు ఆత్మ హత్య చేసుకున్న వ్యక్తిని చూసి పోలీసులకు సమాచారం ఇవ్వగా, ఎస్సై తిమోతి వారి సిబ్బంది అక్కడికి వెళ్లి ఉరి వేసుకున్న వ్యక్తిని క్రిందకు దింపి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. చనిపోయిన వ్యక్తి కర్నూలు జిల్లా ఆత్మకూరు కు చెందినవాడు. అతను పోరుమామిళ్లలోని బలిజ కోట వీధిలో పందుల వ్యాపారం చేసుకుంటున్న సరస్వతి అనే మహిళను కొన్ని సంవత్సరాల క్రితం వివాహం చేసు కున్నాడు. వివాహం తర్వాత చంద్రశేఖర్ భార్యతో కొంతకాలం కలిసి ఉండే వాడని, మూడేళ్ల నుండి ఇంటికి రాకుండా ఆత్మకూరులో బేల్దారి పనులు చేసుకుంటూ ఉండేవాడని, ఈ మధ్యకాలం పోరుమామిళ్ళకు వచ్చిన కూడా ఇంటికి వచ్చేవాడు కాదని వారి కుటుంబ సభ్యులు తెలిపారు. ఇతనికి ఇద్దరు మగ పిల్లలు ఒక ఆడపిల్ల ఉన్నారన్నారు. కేసు నమోదు చేసి పోస్టుమార్టంకు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

# మట్టి విగ్రహాలనే ఉపయోగించాలి



**పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్** పులివెందుల మున్సిపల్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జరిగిన మీటింగ్ నందు మెప్మా సిబ్బందితో గణపతి అమ్మకాలు నిర్వహిస్తున్న వ్యాపారస్తుల తో సమీక్ష సమావేశాన్ని మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ కమిషనర్ నరసింహారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పులివెందుల పట్టణ పరిధిలో విగ్రహాల తయారీ అమ్ముచున్న యజమానులకు రాబోవు వినాయక చవితి, దుర్గాష్టమికి సంబంధించిన విగ్రహాల తయారీకి, అమ్మకము నిమజ్జనమునకు సంబంధించి ఆంధ్ర ప్రదేశ్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వారు పర్యావరణంలో భాగంగా విగ్రహాలకు సంబంధించి వాటి తయారీకి అమ్మకమునకు నిమజ్జమనమునకు సంబంధించి మార్గదర్శకాలను జారీ చేసి ఉన్నారు. అందులో భాగంగా విగ్రహాల తయారీలో ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో తయారు చేయకూడదని నిషేధం విధించి ఉన్నారు. మట్టితో తయారు చేసిన విగ్రహాలను మాత్రమే అమ్మాలనీ, ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో యారు చేసిన విగ్రహాలను అమ్మితే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతిమను తమ ఇంటి వద్దనే తాత్కాలికముగా ఏర్పాటు చేసుకున్న నీటి తొట్టెలనే వినాయక నిమజ్జనం జరిపి ఆ నీటిని చెట్లకు అనగా పూలమొక్కలకు పండ్ల మొక్కలకు వాడుకొనవలనని ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్ తెలియజేశారు. మున్సిపల్ కమిషనర్ జి రమణారెడ్డి మాట్లాడుతూ ఏకో ఫ్రెండ్లీ గణపతిలను ఏర్పాటు చేసుకొని పర్యావరణ పరిరక్షణ చేయవలసినదిగా పులివెందుల ప్రజలను కోరారు. కార్యక్రమంలో మెప్మా విభాగంలో పనిచేయుచున్న ఆర్పీలు సచివాలయ సిబ్బంది వ్యాపారస్తులు, సానిటరీఇన్స్పెక్టర్ మురళీధర్ పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో సాధికారత సాధించాలి

## డిఆర్డీఏ పీడి ఆనంద్ నాయక్



**వేంపల్లె మేజర్ న్యూస్:** మహిళలు అన్ని రంగాల్లో సాధికారత సాధించాలని డీఆర్డీఏ జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆనంద్‌నాయక్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఎంపిడిఓ సభాభవనంలో స్వయం సహాయక వార్షిక మహాసభ సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశానికి ముఖ్య అతిథిలుగా డిఆర్డీఏ జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆనంద్‌నాయక్, స్థానిక ఎంపిడిఓ దివిజ సంపతి హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ స్వయం సహాయక సభ్యులు ఆర్థిక విషయావతో పాటు ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉందన్నారు. ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని సూచిం చారు. ప్రతి మహిళ ఇంటి పెరట్లో కూరగాయలు పెంచుకోవాలన్నారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షురాలిగా సునంద, కార్యదర్శి గౌతమి, కోశాధికారి నాగేశ్వరి, ఉపాధ్య క్షులు సుబ్బరత్నమ్మ, ఉప కార్యదర్శి గౌసున్ ఎన్నికయ్యారు. కొత్తగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు, లీడర్లకు శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ మేనేజర్ వెంకట రమణ, డిసిసి బ్యాంక్ మేనేజర్ బాలాజీ రాజు, ఏపిజీబి ఫీల్డ్ అధికారి ఉత్తమ్ రెడ్డి, ఏపిఎం బాలస్వామి, వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

# సబ్ కలెక్టర్ కార్యాలయం సంఘటనలో బాధ్యులను అరెస్టు చేయాలి



**మదనపల్లె టౌన్, మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా, మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయం అగ్నిప్రమాదం వెనుక వైకాపా నాయకుల హస్తం ఉందని టిడిపి నాయకులు ఆరోపించారు.ఎమ్మెల్యే షాజహాన్ బాషా ఆదేశాల మేరకు బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఆదివారం అర్ధరాత్రి మదనపల్లి సబ్‌కలెక్టర్ కార్యాలయం నందు జరిగిన అగ్నిప్రమాదంలో, విలువైన డాక్యుమెంట్లు,భూమి పత్రాలు అన్నింటిని వైసిపి నాయకులు అధికారులతో కుమ్మక్కై కాల్చివేయడం జరిగిందన్నారు. ఈ సంఘటనకు సంబంధించిన అధికారులను, వైఎస్ఆర్సిపి నాయకులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. తంబళ్లపల్లి, మదనపల్లి, పుంగనూరు, పీలేరు నియోజకవర్గాలలో తాము కాజేసిన భూముల భాగోతం ఎక్కడ బయటపడుతుందోనని వైసిపి నాయకులు ఈ దుచ్చరిక పాల్పడ్డారన్నారు. ఈ ఘటన వెనుకున్న వైకాపా నాయకులు, సహకరించిన అధికారు లను వెంటనే అరెస్టు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమా వేశంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ టౌన్ బ్యాంక్ చైర్మన్ నాదెళ్ల విద్యా సాగర్, తెలుగు రైతు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రాటకొండ మధుబాబు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రాటకొండ గురప్పనాయుడు, సంగం శ్రీనివా సులు, రాజంపేట కార్యాలయ కార్యదర్శి పూల మురళి,మైనార్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.ఏ.మస్తాన్,బాబా,రాష్ట్ర ఎస్సి సెల్ ఉపాధ్యక్షులు పోతబోలు సుధాకర్, మాజీ కౌన్సిలర్ రామిశెట్టి నీలకంఠ, బాబునాయుడు, నాగూర్‌వలి, సహజీవన్ బాబు, గంగారపు గౌతమ్ రెడ్డి, షంషీర్, నాదెళ్ల శివ, సంగం హరి, సంగం శ్రీనివాసులు, సదాశివ, జంగాల వెంకటరమణ, జీవి నాయుడు, బీదం గురునాథ్ యాదవ్,పూలకుంట్ల హరిబాబు, రైస్ మిల్ శశి, పెంచుపాడు స్వామి, శ్రీరామ వినోద్ కుమార్, మధు, గణేష్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# రానున్నది స్వర్ణయుగం



**పీలేరు మేజర్ న్యూస్** నారా చంద్రబాబు నాయుడు గత నెల 12వ తేదీన ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి అన్ని శుభ సూచికలే కనిపిస్తున్నాయి. గతంలో ఉమ్మడి రాష్ట్రం ముఖ్యమంత్రిగా 14 సంవత్సరాలు పనిచేసిన చంద్రబాబు రాష్ట్రంలోనే కాక దేశ స్థాయిలో జాతీయ నాయకుడిగా గుర్తింపు తెచ్చుకున్నారని, పీలేరు నియోజకవర్గ టిడిపి సీనియర్ నాయకులు పారిశ్రామికవేత షేక్ అతికషఫీ సాహెబ్ బుధవారం తెలిపారు. అమరావతి అభివృద్ధికి ఈ సంవత్సరం 15000 కోట్లు, పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి అధిక నిధులు కేటాయించడం చంద్రబాబునాయుడు సామర్థ్యానికి నిదర్శనమని ఆయన చెప్పిన ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇచ్చిన మాట మేరకు మడమ తిప్ప కుండా పనిచేస్తున్నారని. ఆగస్టు 15 నాటికి రాష్ట్ర వ్యాప్తంగా అన్నా క్యాంటీన్లు, ఉచిత బస్సు ప్రయాణం మహిళలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని వచ్చే ఐదు సంవత్సరాల ఆయన పాలనలో రాష్ట్రం స్వర్ణయుగంగా మారుతుందని అతిక షఫీ తెలిపారు. రాష్ట్రంలోని పేద బడుగు బలహీన వర్గాల వారి ముఖాలలో ఆనందం కనిపిస్తుందని తెలిపారు.

# కేంద్ర ప్రభుత్వంపై కార్మిక వర్గం ఉద్యమానికి సిద్ధం కావాలి : ఏఐటియుసి



**బి. కొత్తకోట, మేజర్ న్యూస్ :** కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం పది సంవత్స రాలు అధికారంలో ఉన్న కార్మిక వర్గంపై పెద్ద ఎత్తున దాడులకు పూనుకున్న దని కార్మిక వర్గం అనేక పోరాటాలు త్యాగాల ద్వారా సాధించుకున్న కార్మిక చట్టాలను, హక్కులను నిర్వీర్యం చేస్తూ ప్రజాదనాన్ని లూటీ చేసి కార్పోరేట్లకు పంచి పెడుతున్న దని ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఓబులేసు విమర్శిం చారు. బుధవారం పర్యాటక కేంద్రం హార్సిలీ హిల్స్ లో రెండు రోజులపాటు ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర స్థాయి శిక్షణా తరగతు లను ఓబులేసు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికసిత(అభివృద్ధి) భారత్ 2024 –25 బడ్జెట్ తోడ్పడుతుందని ముందుగానే మీడియాలో కేంద్ర ప్రభుత్వం ప్రచారం చేశారు. అయితే కార్మిక వర్గానికి నిరాశ కలిగించిం దన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు రవీంద్రనాథ్, గౌరవాధ్యక్షలు రాధాకృష్ణమూర్తి, కార్యనిర్వాహక అధ్యక్షులు రామారావు, ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుబ్బరాయుడు, సీనియర్ నాయకులు తులసేంద్ర, రామచంద్రయ్య, ఏఐటీ యూసీ అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, రాష్ట్ర ఉప ప్రధాన బందెల రవి, ఉపాధ్యక్షుడు రాజేష్ గౌడ్, జిల్లా కార్యదర్శి సురేష్ కుమార్ ఏఐటీయూసీ జిల్లా కోశాధికారి సలీం భాష పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాల్లో పాల పొంగు పాడితోనే పిల్లల చదువులు



**వీరబల్లి మేజర్ న్యూస్** పల్లెలో ఒకప్పుడు ఊరందరికీ సేద్యమే ఆధారం. సేద్యం చేసి అప్పులు పాలయ్యాము. ఇప్పుడు అందరి ఇళ్లలోనూ పాడి ఆవులు ఉన్నాయి. డెయిరీకి పాలు వేస్తున్నారు. లీటరు కు 40నుంచి 50 రూపాయలు లెక్కన బిల్లు వస్తుంది. గతంతో పోల్చితే కొంత నిమ్మలంగానే ఉన్నారు. చాలా పల్లెల్లో ఈ పాలతో వచ్చిన ఆదాయంతో – పిల్లలను మంచి చదువులు చదివిస్తున్నారు. ఈ పాడి ఆసరాగా ఉన్నత = చదువులు చదివిన ఎందరో ప్రస్తుతం బెంగళూరు, చెన్నై వంటి పట్టణాలలో – సాఫ్ట్వేర్ వంటి ఉద్యోగాలు చేస్తున్నారు. కష్టకాలంలో పాడి ఆదుకోకుంటే 5 తమ బతుకు దారుణంగా ఉండేదని పేర్కొంటున్నారు. అదే సమయంలో ఈ పాడి వల్ల పల్లెల్లో చాలా వరకు వలసలు తగ్గాయని చెప్పవచ్చు. రైతుల – ఆత్మహత్యల మాట కూడా గతంతో పోల్చితే దాదాపుగా తగ్గిపోయినట్లేనని – పలువురు రైతులు పేర్కొంటున్నారు.

# శారీరక మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదపడతాయి



**రామాపురం మేజర్ న్యూస్:** శారీరక మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహద పడతాయని అన్న మయ్య జిల్లా విద్యాశాఖ అధికారి శివ ప్రకాష్ రెడ్డి అన్నారు మండ లంలోని నీలకంఠరావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (తెలుగు) (ఉర్దూ) పాఠశాల రికార్డులను పరిశీలిం చారు అనంతరం 22 నుండి 28 వరకు జరుగుతున్న శిక్ష హసన్ కార్యక్రమం లో భాగంగా సాంస్కృతిక కార్యక్రమంలు క్రీడల్లో ఆయన పాల్గొన్నారు ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి ఆయన క్రీడల్లో పాల్గొన్నారు విద్యాభివృద్ధికి ఎలాంటి ప్రణాళికలు సిద్ధం చేసుకున్నారని రెండు పాఠశాలల ప్రధానోపాధ్యా యులను అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యా యులు పీడీలు ప్రగతిశీల రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర మైనార్టీ కన్వీనర్ సయ్యద్ మజాహారుల్ హుక్ విద్యార్థులు పాల్గొన్నారు.

# కుష్టు, సీజనల్ వ్యాధులపై అవగాహన సదస్సు



**యర్రగుంట్ల మేజర్ న్యూస్:** మండలంలోని చిలమకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు బుధవారం హెల్త్ ఎడ్యుకేటర్ నాగ మణి రెడ్డి, ఉపాధ్యాయుల సమ క్షంలో విద్యార్థులకు అవగాహన సమావేశం నిర్వహించారు. శరీరంపై స్పర్శ లేని పొడలు ముందుగానే గుర్తిస్తే ముందస్తుగా చికిత్స చేయించుకోవచ్చని తెలిపారు. వర్షాకాలంలో వచ్చే సీజ నల్ వ్యాధులు మలేరియా, డెంగ్యూ, అతిసారా నివారణ గురించి తెలియ జేస్తూ, వాటి నివారణకు డ్రై డే పాటిస్తే దోమలు, వాటి గుడ్లస్థాయిలోనే నేసిస్తా యని, విరివిగా దోమ తేరలను వదలాని ఇడిస్ ఈజిప్ట దోమ వల్ల వస్తుం దని, నీటిని ఇంట్లో వారం కంటే ఎక్కువ రోజులు నిల్వ ఉంచకుండా పార వేయాలని, నీరు ఆహారం కలుషితమవడం వల్ల అతిసార వ్యాధి వస్తుం దని, వేడి చేసి వడగార్చి నీరు మాత్రమే తాగాలని, తెలిపారు. భోజనానికి ముందు చేతులు పరిశుభ్రంగా కడుగుకొని భుజించాలి, అతి సార నివారణకు ఓఆర్ఎస్ ద్రావణం, జింక్ టాబ్లెట్ వాడాలని, వ్యక్తిగత పరిశుభ్రత పాటిం చాలని కోరారు. ప్రధానో పాధ్యాయులు సావిత్రి, ఉపాధ్యాయులు దేవిడ్ ఆశవర్కర్ రామాంజనమ్మ పాల్గొన్నారు.

# సమయపాలనతో చదవాలి



**జమ్మలమడుగు రూరల్ మేజర్ న్యూస్:** ప్రణా ళికతో కష్టపడి చదివితే డిఎస్సిలో ఉద్యోగం సాధిం చవచ్చు అని కోచింగ్ సెంటర్ నిర్వాహకులు సుబ్బ రాజు యాదవ్ తెలియ జేశారు. దూర ప్రాం తాల కు కోచింగ్ వెళ్ళలేని వారు, ప్రైవేటు స్కూల్లో పని చేసే వారి కోసం సాయంత్రం వేళ అతి తక్కువ ఫీజుతో కోచింగ్ అందిస్తున్నామని తెలియ జేశారు. టెట్, డిఎస్సికి సన్నద్ధం అయ్యే వారు సబ్జెక్టులను విశ్లేషిస్తూ చదవాలని తెలిపారు. తాము ఇచ్చే కోచింగ్ స్కూల్ అసిస్టెంట్, ఎస్ జిటి, టెట్, డీఎస్సీ ప్రణాళికతో అందిస్తున్నామని తెలిపారు .

# విద్యాశాఖ కార్యాలయంలో పాత టెక్ట్స్ బుక్కులు మాయం?!

**రైల్వే కోడూరు మేజర్ న్యూస్** పట్టణంలోని మండల విద్యాశాఖ కార్యా లయంలో గత కొన్ని సంవత్సరాలు క్రితం దాదాపు నాలుగు టన్నులు ఉన్న టెక్స్ట్ బుక్‌లో మాయం అయినట్లు ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ముఖ్యం గా కార్యాలయంలోని ఒక మారుమూల గదిలో ఉన్న పాత పుస్తకాలు ఎవరికీ చెప్పకుండా గత ఆదివారం మధ్యాహ్నం 3 గంటల సమయంలో ట్రాక్టర్‌కి లోడు చేసి అయ్యప్ప గుడి సమీపంలో అమ్మివేసినట్లు సమాచారం. అయితే ఈ సమాచారం కొంతమంది టీచర్లు గుసగుసలాడుకుంటూ పాత్రికేయులకు తెలియజేసినట్లు తెలిసింది. కొన్ని సంవత్సరాలుగా గదిలో ఉన్న టెక్స్ట్ బుక్కులు పూర్తిస్థాయిలో నాలుగు టన్నుల దాకా ఉంటాయని వీటిని ఎటువంటి సమాచారం లేకుండా అమ్మి వేయడం జరిగినట్లు సమాచారం. వీటి విలువ 50 వేలకు పైగా ఉంటుందని అంచిన. ముఖ్యంగా సంబంధిత జిల్లా విద్యా శాఖ అధికారులకు కూడా తెలియజేయకుండా గోప్యంగా ఉంచినట్లు సమా చారం. అయితే అన్నమయ్య జిల్లా విద్యాశాఖ అధికారులు దృష్టి సారిస్తే మరిన్ని సమాచారాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని కొంతమంది ఉపాధ్యాయులు తెలియజేశారు.

## అధిక ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి : ఎస్ఎఫ్ఐ



**పోరుమామిళ్ల మేజర్ న్యూస్:** పోరు మామిళ్ళ మండలంలోని ప్రైవేట్ విద్యాసంస్థ లపై చర్యలు తీసుకోవాలి గుర్తింపు లేని విద్యా సంస్థల పైన చర్యలు తీసు కొని పాఠశాలలను మూసి వేయాలని ఎస్.ఎఫ్.ఐ జిల్లా ఉపాధ్యక్షులు వీరపోగు రవి అన్నారు. బుధవారం పోరు మామిళ్ల మండలంలోని అంబేద్కర్ భవనంలో విలేకరుల సమావేశంలో రవి మాట్లాడుతూ పోరుమామిళ్ల మండలంలో ఉన్న ప్రైవేట్ విద్యాసంస్థలు ఇష్టాను సారంగా ఫీజులు వసూలు చేస్తూ బుక్స్ రూపంలో వేల రూపాయలు దోపిడీ చేస్తున్నారని దుయ్య బట్టారు. గుర్తింపు లేని విద్యా సంస్థలు నడుపుతూ విద్యా ర్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని పేర్కొన్నారు. ఫీజులు నోటీసు బోర్డులపై పెట్టక పోవడం దుర్మార్గమన్నారు. విద్యార్థుల తల్లిదండ్రుల రక్తాన్ని పీడిస్తూ అధిక ఫీజులు వసూలు చేస్తున్న యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఉన్నతాధికారులకు డిమాండ్ చేశారు. విద్యాసంస్థలు తెరిచి రెండు నెలలు అవుతున్న పలుమార్లు జిల్లాలో ఉన్న ఉన్నతాధికారులకు వినతి పత్రాలు అందించిన కూడా ఇప్పటివరకు విద్యాసంస్థలపై చర్యలు తీసుకోకపోవడంపై పలు అనుమానా లు వ్యక్తం అవుతున్నాయని వారన్నారు .ఇప్పటికైనా అధిక ఫీజులు వసూలు చేస్తున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోకపతే ఆందోళన చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు వంశీ, నాయకులు కిషోర్, కిరణ్ పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్లో పెద్దపీట.. చంద్రబాబు ఘనతే

### టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి



**వేంపల్లె మేజర్ న్యూస్:** కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పెద్దపీట వేసిందని, ఈ ఘనత సాధించింది ముఖ్య మంత్రి చంద్రబాబు అని వేంపల్లె టిడిపి మండల కన్వీనర్ రామముని రెడ్డి కొనియాడారు. బుధవారం ఆయన విలేకరుల తో మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ పునర్నిర్మాణం కోసం కేంద్రం రూ. 15వేలు కోట్లు కేటాయించడం హర్ష ణీయమన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జీవనాడి పోల వరం ప్రాజెక్టుకు అధిక నిధులు కేటాయింపు, విశాఖ-చెన్నై, హైదరా బాద్-బెంగళూరు ఇండస్ట్రియల్ కారిడర్‌లోని కొప్పర్తి, ఓర్వకలు నోడ్‌లకు అధిక నిధులు కేటాయింపు, వెనుకబడిన ఉత్తరాంధ్ర, రాయలసీమ, ప్రకాశం జిల్లాల అభివృద్ధికి ప్రత్యేకనిధులు కేటాయించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.

# మధ్యాహ్న భోజనం తనిఖీ



**కలసపాడు మేజర్ న్యూస్ :** బుధవారం పరిషత్ ఉన్నత పాఠశాల ఎగువ రామపురం నందు మధ్యాహ్న భోజనమును మండలపరిషత్ అభివృద్ధి అధి కారి కె.వి.కోటేశ్వరరావు తనిఖీ చేశారు. పిల్లల దగ్గర భోజనం రుచి చూసి సంతోషాన్ని వ్యక్తం చేశారు. పాఠశాల వాతావరణ పరిస్థితులు చాలా బాగు న్నాయని, పాఠశాల అభివృద్ధికి దాతలు చేస్తున్న సాయం అభినందనీయ మన్నారు. దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్య క్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కమల్, ఉపాధ్యాయులు ఉపా ధ్యాయురాలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మందుబాబులకు అడ్డాగా డంపింగ్ యార్డు



**పీలేరు మేజర్ న్యూస్** పీలేరు మండలం దొడ్డిపల్లి పంచాయతీలోని కొత్తపేట సమీపంలో ఐదు సంవత్సరాలకు మునుపు గ్రామంలోని పట్టణం లోని కొంత భాగంలోచెత్త సేకరణ చేసి సేంద్రియ ఎరువులు తయారీకి కేంద్రంగా పెట్టారు. డంపింగ్ యార్డ్ నిర్మాణం అయినప్పటినుండి ఇది ఉపయోగంలోకి రాలేదుఇది నిరుపయోగంగా ఉండిపోయింది. గ్రామస్తులు చెత్త స్వీకరణ చేయలేదు. పీలేరులోని కొంత భాగం వారు కూడా చెత్త సేకరణ చేసి చెత్త తయారీ కేంద్రానికి తీసుకు వెళ్ళలేదు. గత ఐదు సంవత్సరాలుగా ఈ కేంద్రం నిరుపయోగంగా ఉన్నది. సుమారు 5 లక్షల రూపాయల వ్యయం తో ప్రభుత్వ భూమిలో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. రాత్రి సమయంలో అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారింది. ఈ కేంద్రానికి అతి దగ్గరలో ప్రభుత్వ మద్యం దుకాణం ఉంది ఈ దుకాణం ఉదయం 11 నుండి రాత్రి 8 వరకు అందుబాటులో ఉంటుంది. ఈ రోడ్డు పక్కనే తినుబండారాల దుకాణం ఉన్నది. మందుబాబులు షాపులో మందు కొనడం తినుబండారాల దుకా ణంలో వారికి కావలసిన వస్తువులు తీసుకోవ దం డంపింగ్ యార్డ్‌లోకి వెళ్లి మద్యం సేవించడం తరచూ జరుగుతున్నది. ఈ డంపింగ్ యార్డ్ వారి కోసమే కట్టించినట్టుగా వారు ఉపయోగించుకుంటున్నారు. ఈ విషయం అందరికీ తెలిసిన ఎవరు పట్టించుకోవడం లేదు కనీసం పోలీస్ శాఖ అధికారులు కూడా అటువైపు కన్నెత్తి కూడా చూడడం లేదు. ఇకనైనా పోలీస్ అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు.

# ఈఈఈ విభాగం అధ్యాపకునికి డాక్టరేట్ ప్రధానం



**రాజంపేట,మేజర్ న్యూస్:** రాజంపేట అన్న మాచార్య ఇంజనీరింగ్ కళాశాలలో ఈఈఈ విభా గంలో సహాయ ఆచార్యులుగా పనిచేస్తున్న ఎస్సి అల్లూరయ్యకు విఐటీ యూనివర్సిటీ, వేలూరు వారిచే పి.హెచ్.డీ ప్రధానం చేయడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.ఎం.వి నారా యణ తెలియజేశారు. వీరు మల్టీ ఆప్టిమైజేషన్ అండ్ టెక్నో ఎకనామిక్ డిజైన్ ఆఫ్ ఏ హైబ్రిడ్ మైక్రోగ్రిడ్ సిస్టమ్ విత్ రెనోవబుల్ ఎనర్జీ సోర్సస్ అంశంపై పరిశోధన చేసినందుకు డాక్టరేట్ ప్రధానం చేయడం జరిగింది. వీరు డాక్టర్ పి.విజయప్రియ, ప్రొఫెసర్, స్కూల్ ఆఫ్ ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్, విఐటీ యూనివర్సిటీ, వేలూరు వారి పర్యవేక్షణలో ఈ పిహెచ్.డీ చేయడం జరిగింది. తాను చేసిన పరిశోధన వలన హైబ్రిడ్ మైక్రో గ్రిడ్ సిస్టమ్ ను డిజైన్ చేసి సులభంగా రిమోట్ విలేజస్ కు సస్టేయినబుల్ పవర్‌ను తక్కువ పర్ యూనిట్ కాస్ట్‌తో సప్లై చేయవచ్చు నన్నారు. ఈ సందర్భంగా కళాశాల వ్యవస్థాపకు లు డాక్టర్ గంగిరెడ్డి, చైర్మన్ డాక్టర్ సి రామచంద్రారెడ్డి, వైస్ చైర్మన్ యల్లారెడ్డి, ఎగ్జిక్యూటీ వ్ డైరెక్టర్ చొప్పా అభిషేక్ రెడ్డి, ఈఈఈ విభాగాధిపతి డాక్టర్ ఎం పద్మలలిత, డీన్స్, వివిధ విభాగాధిపతులు, అధ్యాపక బృందం అల్లూరయ్యను అభినందించారు.

## అధికార భయంతో కూడుకున్న బడ్జెట్



**పోరుమామిళ్ల మేజర్ న్యూస్** బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ తన అధికారాన్ని నిలబెట్టు కునేందుకే అన్న విధంగా ఉందని కాంగ్రెస్ రాష్ట్ర ప్రతినిధి అన్వర్ ఎద్దేవా చేశారు. వ్యవసాయ రం గాన్ని విస్మరించి రైతాంగానికి అవసరమైన పురుగుల మందుల ధరలపై పన్ను భారం పెంచ డం సరికాదన్నారు. రైల్వే వ్యవస్థ పైన చిన్నచూపు చూశారని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించి ప్రత్యేక హోదా ఊసే లేదని, విజయవాడ మెట్రో ప్రతిపాదనే లేదని, వివిధ సంస్థల ద్వారా రాజధాని ప్రాంతానికి 15 వేల కోట్ల రూపా యలు ఏ లెక్కన ఇస్తారో స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. పోలవరంపై ప్రతిపాదనలు తప్ప ఏ మాత్రం నిధులు కేటాయిస్తారో స్పష్టంగా చెప్పలేదని ఆయన పేర్కొన్నారు. కేవలం 12 పార్లమెంట్ సభ్యులతో మిత్రపక్షం నడుపు తున్న బీహార్ రాష్ట్రానికి పెద్దపీట వేసి, 25 ఎంపీలు బిజెపికే ఉన్న ఆంధ్ర రాష్ట్రా నికి తక్కువ కేటాయింపులు చేయడం విడ్డూరంగా ఉందని ఆయన అన్నారు.

# పులివెందుల నియోజకవర్గ అభివృద్ధి కొరకు మంత్రులతో వరుస భేటీలు

## పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బిటెక్ రవి

**పులివెందుల మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ శాఖ,పశుసంవర్ధక,పాడి పరిశ్రమల, మార్కెటింగ్, సహకార, మత్స్యకారు శాఖ,మంత్రి వర్యులు కింజరాపు అచ్చెన్నాయుడు ని,బీసీ



సాంఘిక సంక్షేమ శాఖ మరియు చేనేత జౌళి శాఖ మంత్రి సబితాని కలిసిన కడపజిల్లా టీడీపీ నేతలు పులివెందుల టీడీపీ ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి బిటెక్ రవి పొలిట్ బ్యూరో సభ్యుడు కడపజిల్లా టీడీపీ అధ్యక్షుడు రెడ్డెప్ప శ్రీనివాస రెడ్డి , కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి సింహాద్రిపురం మాజీ జడ్పీటీసీ సభ్యుడు పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి ,తొండూరు మండల టీడీపీ నాయకుడు మనోజ్ కుమార్ రెడ్డి తదితర టీడీపీ నాయకులతో కలిసి భేటీ నిర్వహించి పులివెందుల అభివృద్ధి విషయాలపై వారి దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా మంత్రికి కడప



జిల్లాలోని సమస్యలను వివరించడం జరిగింది. పులివెందుల నియోజకవర్గంలోని సమస్యలను త్వరితగతిన పరిష్కారం చేస్తాను అని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# మహిళ ఉద్యోగుల పట్ల ప్రతి ఉద్యోగి బాధ్యతగా వ్యవహరించాలి




**తొండూరు మేజర్‌న్యూస్ :** మహిళా ఉద్యోగుల పట్ల ప్రతి ఉద్యోగి బాధ్యతగా వ్యవహరించాలని ఎంపీడీవో విష్ణు ప్రసాద్, సిడిపిఓ శ్రీలత పేర్కొన్నార్ను స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం మహిళా ఉద్యోగులపై లైంగిక వేధింపులు 2013 (పోష్ యాక్ట్) నిరోధక చట్టంపై గ్రామ సచివాలయంలో పనిచేస్తున్న ఉద్యోగులకు అవగాహన సదస్సు నిర్వహించార్ను ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ పని చేసే ప్రదేశంలో మహిళలపై లైంగిక వేధింపులు జరగకుండా యాజమాన్యం బాధ్యత వహించాలని కోరార్ను మహిళలపై జరుగుతున్న లైంగిక వేధింపులను నివారించేందుకు పోష్ యాక్ట్ చట్టాన్ని 2013 ఏప్రిల్ 23న కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నార్ను మహిళలను తాకడం, మాటలు, సైగలు, పోర్న్ వీడియోల ద్వారా మహిళలను వేధిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించార్ను కార్యక్రమంలో తహసిల్దార్ జిలానిఐసిడిఎస్‌సూపర్వైజర్‌రవణమ్మసచివాలయం సిబ్బంది పాల్గొన్నార్ను

# పేద కుటుంబానికి అండగా మానవత

## – నిత్యావసర సరుకులు,బియ్యం ప్యాకెట్ పంపిణీ



**వేంపల్లె మేజర్ న్యూస్:** వివిధ రోగాల బారిన పడి తీవ్ర దుర్భర జీవితం గడుపుతున్న నిరుపేద కుటుంబానికి మేము సైతం అంటూ మానవత స్వచ్ఛంద సేవా సంస్థ అండగా నిలిచింది. బుధవారం మండలంలోని కుమ్మరాంపల్లి గ్రామంలో ఉన్న ఎస్సీ కాలనీ చెందిన ఆ కుటుంబానికి మానవత ద్వారా నిత్యావసర సరుకులతో పాటు బియ్యం ప్యాకెట్ అందజేశారు. మానవత ఛైర్మన్ బి.చక్రపాణిరెడ్డి, అధ్యక్షుడు పోతిరెడ్డి శ్రావణ్ లతో పాటు ఎగ్జిక్యూటివ్ మెంబర్ డాక్టర్ యోగేశ్వర బాబు, ఇతర కార్యవర్గ సభ్యులు ఆ కుటుంబానికి ఆసరాగా నిలిచారు. అనంతరం అధ్యక్షుడు పోతిరెడ్డి శ్రావణ్ మాట్లాడుతూ గత కొన్ని ఏళ్లుగా మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా వివిధ సేవ కార్యక్రమాలు, వైద్య సేవలను అందిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ మానవతా దృక్పథంతో ముందుకు వచ్చి సమాజంలోని నిస్సహాయులు, అనాధలు, అభాగ్యులకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు.మానవ సేవే మాధవ సేవగా భావించి సమాజాభి వృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు. ఏవరైనా నిస్సహాయత స్థితిలో ఉంటే మానవత దృష్టికి తీసుకురావాలని, తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని వెల్లడించారు. అలాగే మానవత ఎగ్జిక్యూటివ్ మెంబర్ ప్రముఖ ఫిజియోథెరపి డాక్టర్ యోగేశ్వర బాబు తన వంతుగా నిరుపేద కుటుంబానికి బియ్యం ప్యాకెట్ అందజేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ఛైర్మన్ కావలి క్రిష్ణతేజ, కన్వీనర్ రంగారెడ్డి,బోర్డుసభ్యులు డాక్టర్ రాజారాం, గోవర్ధన్, చల్లా బాలాజీ, కోశాధికారి శ్రీకళ, సభ్యులు శివ కుమార్, తేజేశ్వర్ రెడ్డి, శశిభూషణ్ రెడ్డి, డాక్టర్ అరుణ్, సుభాష్, గోపి కుమ్మరాంపల్లి సర్పంచ్ మునేష్, దాసరి శీను, ప్రైవేట్ సంస్థ మేనేజర్ రామాంజనేయులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పోస్టల్ సేవలను సద్వినియోగం చేసుకోండి

## అవగాహన కల్పిస్తున్న పోస్టల్ సిబ్బంది




**రైల్వే కోడూరు మేజర్ న్యూస్ :** రైల్వే కోడూరు పట్టణంలోని ప్రధాన రహదారి పక్కనే ఉన్న పోస్టల్ శాఖలో ఆర్ డి, ఇన్సూరెన్స్, యాక్సిడెంట్, ఐ పిపి బి, తదితర పోస్టల్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని రైల్వే కోడూరుపోస్టల్‌శాఖఅధికారిఉమతెలిపారు.బుధవారంపలు వినియోగదారులకు పోస్టల్ శాఖకు సంబంధించిన పలు రకాల సేవలను వినియోగదారులకు తెలియజేశారు. ముఖ్యంగా ఆర్డి, ఇన్సూరెన్స్, ప్రమాద బీమా తదితరువాటిపైప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. భారత ప్రభుత్వం మరెన్నో సంక్షేమ పోస్టల్ శాఖకు సంబంధించిన పథకాలను కూడా అమలు చేస్తున్నదని వీటి ద్వారా వినియోగదారులకు పలు రకాల లాభాలు ఉన్నాయని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో రాము, నాగమణి, సుప్రియ, మెర్సి, భాష తదితరులు పాల్గొన్నారు.

# పబ్బతి రాధాకృష్ణ మూర్తి మరణించిన ఆయన చూపు సజీవం



**పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్ :** పులివెందుల పట్టణం అమ్మవారి శాల వీధి పబ్బతి రాధాకృష్ణ మూర్తి (77 సంవత్సరాలు) మరణించడం తో ఆయన సతీమణి కృష్ణవేణమ్మ, కుమారులు లోకేశ్వర్ నాథ్, దక్షిణామూర్తి, కుమార్తె నిర్మల, కోడలు హరిత లక్ష్మి, లక్ష్మీ ప్రసన్న, అల్లుడు రాజేంద్ర ప్రసాద్ లు నేత్ర దానానికి అంగీకరిస్తూ స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం అధ్యక్షుల వారికి సమాచారం ఇవ్వడం తో టెక్నీషియన్ హరీష్ తో కలిసి మృతుని స్వగృహం నందు పార్థివ దేహం నుండి కార్నియా లను సేకరించి హైదరాబాద్ లోని డాక్టర్ అగర్వాల్ నేత్రనిధి కి పంపినట్టు తెలిపారు.ఈ సందర్భంగా స్నేహితమృత వారు మాట్లాడుతూ మనిషి మరణం తరువాత కూడా ఈ ప్రపంచాన్ని చూడాలి అంటే అది నేత్రదానం తో మాత్రమే సాధ్యం అని, కుటు ంబం లోని వ్యక్తి లేదా సన్నిహితులు మరణించిన తరువాత కుటుంబ సభ్యులు నేత్రదానానికి అంగీకారం తెలుపుతూ 9966 509364 లేదా 7093 204537 లకి సమాచారం ఇచ్చినట్లు అయితే మృతదేహం వద్దకే వచ్చి కార్నియా లను సేకరించి చూపు కోల్పోయి అంధత్వం తో బాధపడుతున్న వరికి అమర్చి, మనిషి మరణం తరువాత కూడా ఈ ప్రపంచాన్ని చూసే గొప్ప వరం దేవుడు మనిషి కి మాత్రమే ఇచ్చారని కావున అపోహలు వీడి ప్రతి కుటుంబం నేత్రదానం కార్యక్రమం ను కుటుంబ సంప్రదాయంగా భావించి మనిషి మరణానంతరం మట్టి లో కలిసి పోకుండా నేత్రాలు కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరికి ఉందని అన్నారు. ఈ సందర్భంగా నేత్రదానం చేసిన కుటుంబ సభ్యులను బంధువులు, సన్నిహితులు, సేవాసమితి బృందం కృతజ్ఞతలు తెలిపారు.



# తల్లికి వందనం పథకాన్ని ప్రభుత్వ పాఠశాలలకే వర్తింపజేయాలి

## జీవో 117 వెంటనే రద్దు చేయాలి

**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల రీజియన్ ఆఫీసునందు ఏపీటీఎఫ్ జిల్లా కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ ఏ. సత్తార్ మాట్లాడుతూ తల్లికి వందనం పథకాన్ని ప్రభుత్వ పాఠశాలలకు మాత్రమే వర్తింప చేయాలి. జీవో 117 వెంటనే రద్దు చెయ్యాలి. ప్రాథమిక విద్య మీద ప్రభుత్వం ద్రుష్టి పెట్టాలి.ప్రభుత్వ ఉద్యోగులకు ఐ ఆర్ ను వెంటనే ప్రకటించాలి. రెండు సంవత్సరముల నుండి ఆర్జిత సెలవుల బకాయిలను, పెండింగ్ లో ఉన్న వాటిని వెంటనే చెల్లించాలి . ఏపీజిఎల్ఐ మరియు పిఎఫ్ లోన్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలి. కోర్టులో కేసుల కారణంగా నిలిచిపోయిన తెలుగు స్కూల్ అసిస్టెంట్ ప్రమోషన్లను వెంటనేప్రకటించాలన్నారు. ఉపాధ్యాయులపై ఏపీపీ ల భారాన్ని తగ్గించాలి. పాఠశాల నిర్వహన గ్రాంట్లు వెంటనే విడుదల చేయాలి.పాఠశాలల విద్యుత్ బకాయిలను ప్రభుత్వమే భరించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం నందు మండల, జిల్లా, రాష్ట్ర కార్యదర్శులు వెంకటరామిరెడ్డి రామభూ పాలరెడ్డి, . శ్రీనివాసులరెడ్డి. రామకృష్ణారెడ్డి. కృష్ణారెడ్డి. సీతారామిరెడ్డి,అన్వేభ్రాషా, సుబ్బయ్య, గురివిరెడ్డి, సుబ్బారెడ్డి పాల్గొన్నారు.




# రైతు బజార్ వినియోగంలోకి తేవాలి

## – రైతు బజార్ అధికారిణికీ వినతిపత్రం



**వేంపల్లె మేజర్‌న్యూస్:** గత ప్రభుత్వ హయాంలో నిర్మితమైన రైతు బజార్ ను వినియోగంలోకి తేవాలని బిజెపి నేత గాలి హరిప్రసాద్ కోరారు. ఈమేరకు బుధవారం బిజెపి నాయకులతో కలిసి రైతు బజార్ ఎస్టేట్ అధికారిణి రుచితకు వినతి పత్రంఅందజేశారు.అనంతరం విలేకరులతో ఆయన మాట్లాడుతూ రైతు పండించిన పంటను నేరుగా వినియోగదారులకు అమ్మే విధంగా గత ప్రభుత్వం మండల కేంద్రమైన వేంపల్లెలో రైతు బజార్ ని ఏర్పాటు చేసిందన్నారు. దీనికి దాదాపు రూ. 1.20 కోట్ల మేర వ్యయం వెచించినట్లు తెలిపారు. అయితే సార్వత్రిక ఎన్నికల నైపథ్యంలో వీటిని అధికారులు పూర్తి స్థాయిలో వినియోగంలోకి తీసుకురాలేద న్నారు. ఇప్పటికైనా అధికారులు చొరవ చూపి రైతులకు అవగాహన కల్పించాలని, రైతు బజార్ నందు స్టాల్స్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే దేశ ప్రధాని నరేంద్రమోడీ లక్ష 25 వేలు కిసాన్ సమృద్ధి కేంద్రాలు ఏర్పాటు చేసిందన్నారు. రాష్ట్రంలోని 4688 ఎరువుల దుకాణాలను కిసాన్ సమృద్ధి కేంద్రాలుగా మార్చడమైందన్నారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా కేంద్రం ప్రభుత్వం రైతు కోసం కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా పెట్టుబడి సాయం కింద ప్రతి ఏటారూ. 6వేలనేరుగాతమఖాతాల్లో జమ చేస్తోందన్నారు.ఈకార్యక్రమంలోబిజెపి జిల్లా ఉపాధ్యక్షురాలు పి.సుష్మా, శివ కృష్ణా, ప్రసాద్ రెడ్డి, సురేష్, ఈశ్వర్ రెడ్డి, కె. సురేష్, సుబ్బయ్య, సుమన్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్నిర్మాణమే ముఖ్యమంత్రి ధ్యేయం

## విద్యార్థి,యువత సంక్షేమమే చంద్రన్న లక్ష్యం

### టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ అధ్యక్షులు పోలి శివకుమార్



**రాజంపేట, మేజర్‌న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేంద్ర బడ్జెట్ నందు 15 వేల కోట్లు కేటాయించి రాష్ట్రానికి సంబంధించి ఒక సముచిత స్థానాన్ని కల్పించడంతోపాటు చంద్రన్న సారథ్యంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో పరుగులెడుతుందని టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ అధ్యక్షులు పోలి శివకుమార్ స్థానిక తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ క్యాంప్ కార్యాలయం నిర్వహించిన విలేకరుల సమావేశంలో తెలియజేశారు. గత వైసిపి ప్రభుత్వ పరిపాలనలో అధోగతి పాలైన రాష్ట్రం ముఖ్యమంత్రి చంద్రబాబు చాణుక్యతతో గాడిన పడనున్నదని పోలి శివకుమార్ తెలిపారు.అదేవిధంగా రాష్ట్ర ప్రజల ఆకాంక్ష, రాజధాని నిర్మాణం,పోలవరం ప్రాజెక్టు సత్వర నిర్మాణానికి అందించేందుకు కేంద్ర ప్రభుత్వం సంపూర్ణ సహాయం అందించేందుకు కేంద్ర ప్రభుత్వం హామీ ఇవ్వడం కూడా చంద్రబాబు సాధించిన విజయమేనని తెలుగు యువత పార్లమెంట్ అధికార ప్రతినిధి సింగన పరుశురాం నాయుడు పేర్కొన్నారు. పారిశ్రామిక రంగానికి కూడా కేంద్ర బడ్జెట్ నందు పెద్దపీట వేశారని, విశాఖ చెన్నై పారిశ్రామిక కారిడార్ లోని నోడ్ లను,ప్రత్యేక సాయం,కొప్పర్తి ఓర్వకల్లు పారిశ్రామిక కేంద్రాలకు నీరు విద్యుత్ రహదారులు హైవే అభివృద్ధికి నిధులు హైదరాబాద్ బెంగళూరు కారిడార్ లో ఓర్వకల్లు నిధులు ఏపీలోని వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీ రాయలసీమ ప్రకాశం ఉత్తరాంధ్ర జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ కింద నిధులు కేటాయించడంతోపాటు ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలో పేర్కొన్న మేరకు వెనుకబడిన ప్రాంతాలకు నిధులు కేటాయించడం కూటమి ప్రభుత్వంలో చంద్రబాబు సాధించిన మొదటి విజయమేనని ఈ సందర్భంగా పోలి శివకుమార్ తెలిపారు. అదేవిధంగా స్కిల్ డెవలప్మెంట్ కోసం లక్ష యాభై వేల కోట్ల రూపాయల కేటాయించడం పట్ల నారా లోకేష్ గారు చేపట్టిన ఇవ్వగలం స్ఫూర్తితోనేనని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకెళ్తుందని పోలి శివకుమార్ ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ ఉపాధ్యక్షులు పఠాన్ అంజాద్ భాష,తెలుగు యువత పార్లమెంట్ సోషల్ మీడియా కో- ఆర్డినేటర్ సూర్యనారాయణ రాజు,టిఎన్ఎస్ఎఫ్ డిగ్రీ కళాశాల అధ్యక్షులు ధర్మేంద్ర,నియోజకవర్గ నాయకులు శ్యామ్ ప్రకాష్, వినయ్,గురు,తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల, అంగన్వాడి, సచివాలయ కేంద్రాలు ఆకస్మిక తనిఖీ

### - జడ్పిటిసి మండల వైస్ ఎంపీపీ,

**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల మండలంలోని గానుగపెంట గ్రామ సచివాలయం, జడ్పీహెచ్ హైస్కూల్ కొట్టాలపల్లె యనమల నాగాయపల్లె ప్రాథమిక పాఠశాలలు మరియు అంగన్వాడి కేంద్రాలను జెడ్పిటిసి ముత్యాల ప్రసాద్, మండలం వైస్ ఎంపీపీలు సీఎం భాషా, చెన్ను రాజశేఖర్ లు ఆకస్మికంగా తనిఖీ చేశారు. జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో హెడ్మాస్టర్ సమయ పాలన పాటించాలన్నారు. సచివాలయ సిబ్బంది విధులకు తప్పక హాజరు కావాలని ఆదేశించారు. అంగన్వాడి కేంద్రాల్లో మధ్యాహ్నం భోజనం పిల్లలకు మెనూపకారం పౌష్టిక ఆహారాన్ని తప్పనిసరిగా అందించాలని పెట్టాలని సూచించారు. సక్రమంగా విధులకు హాజరుకాని ఉపాధ్యాయులు, సచివాలయ సిబ్బందికి కఠినమైన చర్యలు తప్పవని అలాంటి వారికి ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడం జరుగుతుందన్నారు . ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కృష్ణారెడ్డి, సర్పంచ్ వీరభద్రుడు, సింగల్ విండో అధ్యక్షుడు వెంగల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# అన్ని వర్గాల అభ్యున్నతికి మోడీ పెద్దపీట

### ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కట్టుబడిన కేంద్ర ఎన్డీఏ ప్రభుత్వం - రాజధాని అమరావతికి 15 వేల కోట్లు సహాయం హర్షనీయం - పోతుగుంట రమేష్ నాయుడు



**రాజంపేట, మేజర్‌న్యూస్ :** అన్ని వర్గాల అభివృద్ధి ప్రధాని మోడీ ధ్యేయమని, ఆ దిశగానే వార్షిక బడ్జెట్ ప్రవేశపెట్టారని బిజెపి నేత పోతు గుంట రమేష్ నాయుడు తెలియ జేశారు. బుధవారం రాజంపేటలోని బిజెపి కార్యాలయంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు నంద్యాల జిల్లా ఇంచార్జ్ పోతు గుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ నాయకత్వంలో ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ నిన్న ప్రవేశపెట్టిన కేంద్ర వార్షిక బడ్జెట్ పేదలకు మహిళలకు రైతులకు యువతకు పెద్దపీట వేసిం దని వారన్నారు. అలాగే మన రాష్ట్ర అభివృద్ధికి ఎన్డీఏ కూటమి కట్టుబడి ఉన్నదని నిదర్శనానికి అమరావతికి 15 వేల కోట్ల రూపాయలు పోల వరం పూర్తికి కట్టుబడి ఉన్నా మని చెప్పడం, పారిశ్రామిక అభివృద్ధికి తోడ్పాటు అందించడం కొప్పర్తి పారిశ్రామిక వాడకు ప్రత్యేక నిధులు కేటా యించడం, వీటన్నిటిని దృష్ట్యా కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కట్టుబడి ఉన్న దాని దానికి ఇదే నిదర్శనమని ,అలాగే ఆర్థిక వ్యవస్థలో అపారమైన అవకాశాలను అందిపుచ్చు కోవడం ఏ లక్ష్యంగా 9 ప్రధానత అంశాలను బడ్జెట్లో ప్రవేశపెట్టారని ,వాటిలో వ్యవసాయ రంగంలో ఉత్పాదకత, ఉద్యోగకల్పన నైపుణ్యాభి వృద్ధి, సామా జిక న్యాయం పట్టణాభివృద్ధి, ఇందన భద్రత మౌలికరంగం, పరి శోధన ఆవిష్కరణలు, తయారు సేవలు సంస్క రణలు ఈ తొమ్మిది అంశాలను ప్రాధా న్యతగాతీసుకొనికేంద్రబడ్జెట్ను రూపొందిం చడం జరిగిందని ,ముఖ్యంగా ఈ దేశంలోని యువతను దృష్టిలో పెట్టుకొని వారికి పారిశ్రామిక రంగాల్లో మంచి తోడ్పడు అందించే విధంగా బడ్జెట్ ఉన్నదని, చిరు ఉద్యోగులకు ముద్రలోన్3లక్షలనుండి 20లక్షలకు పెంచడంచిరు వ్యాపా రులకుఇది ఎంతో ఉపయోగ కరంగా ఉంటుం దని వారన్నారు. వెనుకబడిన 8 ఉమ్మడి జిల్లాలకు 50 కోట్ల చొప్పున నిధులు, పోలవరం వేగంగా పూర్తి చేయడానికి సహకారం, ఓర్వకల్లు, కొప్పర్తి పారిశ్రా మిక వాడలకు మౌలిక వసతులు కల్పన ,కొత్త పన్నువిధానంలోఊరట, రైల్వేలకు 262,000200 కోట్ల కేటాయింపు ఉపాధి నైపుణ్య అభివృద్ధికి రెండు లక్షల కోట్ల కేటాయింపు,వికసిత్ ఆంధ్ర వికసిత్ భారత్ వైపు కేంద్ర వార్షిక బడ్జెట్ అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఓబిసి మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధిపట్టుకోగల ఆదినారా యణ ,పట్టణ కార్య దర్శి పెనుగొండ రమణ ,పట్టణ ప్రధాన కార్యదర్శి వివి రమణ, బిజెపి సీనియర్ నాయకులుమృగరాజు,రమణయ్య ,ఎద్దుల రమణ, చాపల లక్ష్మీనారాయణ, కానాల సుబ్బరాయుడు, కోనేటి రెడ్డి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సబ్ కలెక్టర్ కార్యాలయం రికార్డుల దగ్ధంపై సమగ్ర దర్యాప్తు అవసరం

### - టిడిపి రాజంపేట పార్లమెంటు అధికార ప్రతినిధి ఆర్.జే.వెంకటేష్ డిమాండ్



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** మదనపల్లె,పుంగనూరు రోడ్డులో డికెటి స్థలంలో మాజీ ఆర్డీఓ మురళి సహకారంతో ఓ పెట్రోల్ బంకు యజమానితో కలిసి మూడున్నర ఎకరాల భూమిలో ఫ్లాట్లు వేసి అమ్మకం,మరో ఒకటిన్నర ఎకరా బినామి పేర్లుతో స్వాహా చేశాడని,ఆర్డీఓ మురళి పర్యాటక కేంద్ర మైన హార్సిలీ హిల్స్ నందు గెస్ట్ హౌస్,మురళి అల్లుడు హార్సిలీ హిల్స్ కింద 60 ఎకరాల ప్రభుత్వ భూములు అక్రమంగా పొందడంపైన విచారణ జరిపించాలని తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంటు అధికార ప్రతినిధి ఆర్జే.వెంకటేష్ డిమాండ్ చేశారు. బుధవారం నిమ్మనపల్లె సర్కిల్ నందు గల తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయం పత్రాల దహనంపైన సమగ్ర దర్యాప్తు చేయాలని కోరారు. పెద్ద ఎత్తున 22ఎ ఫైల్స్ దహనం జరిగిందనే వాస్తవాలు వెలుగు చూస్తున్న నేపథ్యంలో దీనికి మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామ చం ద్రారెడ్డి,ఆయన అనుచరులే కారణ మని ఆరోపించారు.మంత్రి పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డి తన అనుచరులతో ప్రభుత్వ భూములు గుర్తించి వాటిని బినామి పేర్లపైకి మార్చడం జరిగింద న్నారు.పెద్దిరెడ్డి బినామి మాధవరెడ్డి ఇంటిలో మూడు సంచులలో కీలక పత్రాలు స్వాధీనం చేసుకున్నారని,ఇంకా ఇలాంటివి ఎన్ని,ఎక్కడ ఉన్నాయోనని ప్రశ్నిం చారు. సిటిఎం ప్రాంతానికి చెందిన మంత్రి అను చరుడు,పిఏగా చలామణి అవుతున్న వ్యక్తి,మున్సి పాలిటీలో కీలక స్థానంలో ఉన్న వ్యక్తి,మదనపల్లి ప్రాంతంలో భూముల గుర్తింపు,వాటి బదలాయింపులో లోతైన పాత్ర వుందని,సమగ్ర దర్యాప్తు చేయాలని కోరారు. పుంగనూరుప్రాంతంలోరెండు వేల ఎకరాలు, మదనపల్లి నియోజక వర్గంలో వెయ్యి ఎకరాలు పెద్దిరెడ్డి,అయనఅనుచరుల ఆధీనంలో వున్నాయని ఆరోపించారు.పీలేరు నియోజ కవర్గంలో ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి అప్పటి పోరాటంతో వైసిపి వారి కబ్జాల నుండి కాపాడటం జరిగిందన్నారు.ఈ సమావేశంలో రాజంపేట పార్లమెంటు మైనార్టీ సెల్ అధికార ప్రతినిధి అన్వర్ బాషా,గండికోట గణేష్,నసీబ్ వల్లి,రవిలు పాల్గొన్నారు.



# ఉచిత నోటు పుస్తకాల పంపిణీ

**పెండ్లిమర్రి మేజర్‌న్యూస్ :** పెండ్లిమర్రి మండలంలోనిప్రభుత్వజూనియర్ కళాశాల లో విద్యార్థినీ విద్యార్థులకు ప్రభుత్వ ఉచిత నోటు పుస్తకాల పంపిణీ చేశారు. ఇంట ర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థులు దాదాపు 100 మందికి ద్వితీయ సంవత్సర విద్యార్థులు 70 మందికి ఉచిత నోటు పుస్తకాలుప్రిన్సిపల్ఇందిరా సీనియర్ అధ్యా పకులు వేణుగోపాల్ రామాం జనేయులు జయరాముఇతరఅధ్యాపకులు విద్యార్థులకు నోటు పుస్తకాలు అందించారు ఇందు మూ లంగా తల్లిదండ్రులు విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబుకి కృతజ్ఞతలు తెలియజేశారు.

# డెంగ్యూ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా వైద్య అరోగ్య శాఖ అధికారి డాక్టర్ నాగరాజు



**తొండూరు మేజర్‌న్యూస్ :** తొండూరు ప్రాథ మిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని బోడివారిపల్లె గ్రామంలో జరుగుతున్న వైద్య శిబిరాన్ని జిల్లా వైద్య అరోగ్య శాఖ అధికారి: డాక్టర్: నాగరాజు సందర్శించారు. వారు మాట్లాడుతూ దోమ కాటు వలనమలేరియా,డెంగ్యూ,చికెన్ గునియా, మెదడు వాపు,బోదకాలు వంటి వ్యాధులు వస్తాయని, ఈ వ్యాధులు రాకుండా ఉండాలంటే పనికిరాని గుంతలను లోతట్టు ప్రదేశాలను వాడిని బావు లను పూడ్చి నీరు నిల్వ కాకుండా చూడటం. చెత్తాచెదారం మురుగు కాల్వల్లో చేరకుండా ఏర్పాటుచేయటం.కంప చెట్లను పిచ్చి మొక్కలను తొలగించడం. మరుగు దొడ్లు గాలి గొట్టాలకు మేష్ కట్టించటం. పెంట కుప్ప లను చెత్తాచెదారాన్ని తరచూ తొల గిస్తూ పరిసరాల పారిశుధ్యం పాటించటం. ఇండ్లలో ఆవరణ లోని పనికిరాని వస్తువులను పరిశీలించి నీరు నిలవకుండా వాటి తొలగించడం. ఇండ్లలో మీరు నిం పుకునే పాత్ర లను వారానికి ఒకసారి ఖాళీ చేసి ఆరబెట్టి మళ్లీ నింపుకునేలా చూడటం. ప్రతి ఒక్కరూ దోమ తెరలు వాడటం లాంటి జాగ్రత్తలు తీసుకుంటే దోమల వృద్ధిని అరికట్టవచ్చుని, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్: నాగరాజు తెలిపారు. ఈకార్యక్రమంలో పులి వెందల డిప్యూటీ వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ఖాజా మొద్దీన్ తొండూరు వైద్యాధికారి డాక్టర్ ఆరిపుల్లా. జిల్లా అసిస్టెంట్ మలేరియా అధికారి వెంకటరెడ్డి. సబ్ యూనిట్అధికారిసిద్దయ్య.నరేష్హెల్త్ ఎడ్యుకేటర్ మల్లయ్య.సూపర్వైజర్శశికళ.సి. హెచ్.ఓలు. ఆరో గ్య కార్యకర్తలు.ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## రక్తం యొక్క ఆవశ్యకతను తెలుసుకోవాలి

### స్వచ్ఛంద సేవా సంస్థలు, నెహ్రూ యువ కేంద్రం



**జమ్మలమడుగు, మేజర్‌న్యూస్ :** జిల్లాలో వివిధ స్వచ్ఛంద సేవా సంస్థల నెహ్రూ యువ కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రక్తవారోత్సవాల్లో భాగంగా 5వ రోజు యువ బ్లడ్ డోనర్ ఆర్గనైజేషన్ఆధ్వర్యంలో బుధవారం జమ్మలమడుగు పాత బస్టాండ్ నందు ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరంలో ముఖ్య అతిథి గా విచ్చేసిన నెహ్రూ యువ కేంద్రం జిల్లా యువ అధికారి మణికంత మరియు జమ్మలమడుగు సర్కిల్ ఇన్స్పెక్టర్ కరుణాకర్ రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా నెహ్రూ యువ కేంద్రం జిల్లా యువ అధికారి మణికంత మాట్లాడుతూ కచ్చితంగా 18 ఏళ్లు నిండిన యువత ప్రతి ఒక్కరూ రక్తదానం చేసేందుకు ముందుకు వచ్చి రక్తదానం చేయాలని ముఖ్యంగారక్తదానం చేయడం వల్ల మనకు వచ్చే ఆరోగ్య లాభాల గురించి అవగాహన ఉండాలని తెలిపారు.జమ్మలమడుగు సర్కిల్ ఇన్స్పెక్టర్ కరుణాకర్ మాట్లాడుతూ ఇంతటి మహత్కార్యంలో భాగంగా రక్త వారోత్సవాలు కార్యక్రమంతో రక్తం కొరతం నిర్మూలించే దిశగా వెళ్లడం ఎంతో అభినంద దాయకమని, ఇలాంటి కార్యక్రమంలో నేను భాగస్వామ్యం పొందినందుకు ఎంతో గర్వంగా ఉందని తెలిపారు. సమాజంలో రక్త కొరతను దృష్టిలో ఉంచుకొని అస్వస్థత పరిస్థితిలోఉన్నవారు రక్తం ఎక్కించుకోవడానికి చాలా ఇబ్బందులు పడుతున్నారని తెలిసి రక్త వారోత్సవాల కార్యక్రమం రక్తం కొరతను నిర్మూలించే ఒక ఆయుధం అవుతున్నందుకు ఎంతో ఆనందంగా ఉందని యువ బ్లడ్ డోనర్స్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు గురు ప్రసాద్ మరియు కార్యదర్శి సురేంద్ర అనారు.ఈ కార్యక్రమంలో వికసిత ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు కానాల లక్ష్మీదేవి, మదర్ తెరిసా సేవా సమితి జూటూరు విజయ కుమార్, జేబీవీఎస్ వ్యవస్థాపకుడు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్ అశోక్, వసంత్, ఐజ్జ జగన్,యువ బ్లడ్ డోనర్స్ సభ్యులు భార్గవ్, అరుణ్, హర్ష, పుష్పరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదాల పై సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి



కమలాపురం, మేజర్‌న్యూస్ : అగ్ని ప్రమాదాలపై సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆర్డీవో వెంకటపతి తెలిపారు బుధవారం తహసీల్దార్ కార్యాలయంలోని రికార్డుల గదిని ఆయన ప్రశ్నించారు అనంతరం విఆర్వో విఆర్ఓ సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్యాలయ ఆవరణంలో ఉన్న రికార్డ్ గదులను శుభ్రంగా భద్రంగా ఉంచుకోవడంతో పాటు ఏదైనా అనుకోని ప్రమాదం జరిగితే వెంటనే స్పందించేట్లు పకడ్బందీగా ఏర్పాట్లు చేసుకోవాలని అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు స్థానిక తహసీల్దార్ కార్యాలయంలోని ఉన్న రికార్డుల గదిని, వివిధ రకాల పరిశీలిస్తున్నానన్నారు. తాసిల్దార్ కార్యాలయంలో వెంటనే రాత్రి కాపలాదారులు, అగ్ని ప్రమాద నివారణ పరికరాలు ఏర్పాటు చేసుకోవాలని తహసీల్దార్ను ఆయన ఆదేశించారు. స్పందించిన తహసీల్దార్ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ వీఆర్ఎలను రాత్రి కాపలాదారులుగా నియమించామని అలాగే అగ్రిప్రమాద నివారణ పరికరాలు ఇవ్వాలని ఆ శాఖ కార్యాలయ అధికారికి లెటర్ కూడా పెట్టామని తెలిపారు. అనంతరం ఆర్డీవో వీఆర్ఎలతో సమావేశం నిర్వహించి ప్రమాదాలు జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత మీపైనే ఉందని, వారికి పలు సూచనలు చేశారు. రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం రాబోయే వినాయక చవితి రోజు ప్రతి ఒక్కరూ వినాయక చవితి ఉత్సవాల్లో ప్లాస్టర్ అప్ పారిస్తో కాకుండా కేవలం మట్టి విగ్రహాలను మాత్రమే వాడేట్లు చూడాలని అన్నారు. ఆయన స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఉత్సవకమిటీలకు తహసీల్దార్లు, ఎంపీడీవోలు మట్టి విగ్రహాల వినియోగంపై అవగాహన కల్పించాలని చెప్పారన్నారు. ఆ మేరకు వారికి ఆదేశాలిచ్చామన్నారు. వినాయక విగ్రహాల తయారీలో కృత్రిమ రంగులు మరియు విషపదార్థాల వినియోగం వల్ల జలవనురులు కాలుష్యానికి గురవుతాయన్నారు. వీటి వల్ల జలవనరుల నాణ్యత తగ్గడంతో పాటు వృక్ష, జంతు సంపదపై ప్రభావం కలుగుతుందన్నారు. నీటిలో విష రసాయన వ్యర్థాలు కలవడం వల్ల ఊపిరితిత్తులతో పాటు చర్మ, రక్త, కంటి సంబంధిత వ్యాధులతో పాటు ఇతర వ్యాధులు వస్తాయన్నారు మన అందరి సమిష్టి కృషి వల్ల ఒక గొప్ప మార్పును సాధించవచ్చన్నారు. పర్యావరణానికి అనుకూలంగా పండుగను జరుపుకుందామని పేర్కొన్నారు..

## రాష్ట్రానికి జీవం పోసే ప్యాకేజి స్టార్

### నల్లంశెట్టి నాగార్జున



జమ్మలమడుగు, మేజర్‌న్యూస్ : రాష్ట్ర భవిష్యత్ కు జీవం పోసే ప్యాకేజి స్టార్ జనసేన అధినేత మరియు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అని జమ్మలమడుగు జనసేన పార్టీ కో ఆర్డినేటర్ నల్లంశెట్టి నాగార్జున అన్నారు. బుధవారం గతంలోమాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డితో పాటు అతని అనుచర వర్గం అంతా పవన్ కళ్యాణ్ ను ప్యాకేజి స్టార్ అని అంటూ వచ్చారు. అవును ఆయన కేంద్ర ప్రభుత్వంతో రాష్ట్రానికి ప్యాకేజి తీసుకువచ్చే స్టార్ అని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఆంధ్ర ప్రదేశ్ రాజధాని లేని రాష్ట్రం గా గుర్తించి రూ.15 వేలు కోట్లను బడ్జెట్ లో కేటాయించడం కూటమి ప్రభుత్వ విజయం అన్నారు. ఎన్నో సంవత్సరాల నుంచి పూర్తి కానీ పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసేందుకు పూర్తిగా సహకరిస్తామని చెప్పడం హర్షించ తగ్గ విషయం అన్నారు. ఉత్తరాంధ్ర, రాయలసీమ వెనుకబడిన జిల్లాలను ఆర్థిక సాయం చేసి ఆదుకుంటామని చెప్పడమే కాక రోడ్లు, రైల్వే, త్రాగునీటి సమస్యల పై కూడా మంచి చేస్తామని చెప్పడం శుభ పరిణామమే అన్నారు. కూటమి ఏర్పడటానికి మూలకారకుడు జనసేనాని పవన్ కళ్యాణ్ .రాష్ట్రాన్ని కాపాడేందుకు తనవ-పార్టీ స్థానాలను తగ్గించుకొని కూటమిలోని టిడిపి, బిజెపి లకు అండగా నిలబడిన వ్యక్తి పవన్ కళ్యాణ్ అన్నారు. తప్పు చేస్తే తనపై కూడా చర్యలు తీసుకోవాలని శాసన సభలోనే చెప్పిన ఏకైక నిబద్ధత గల నేత పవన్ కళ్యాణ్ అన్నారు.కూటమి ప్రభుత్వంలో రాష్ట్రం అభి వృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రానికి నిధులు కేటాయించిన కేంద్ర ప్రభుత్వంకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## తప్పు ఒకరిది.. ఇబ్బందులు మరొకరికా?

మొదటిపేజీ తరువాయి

తిరిగి విధుల్లోకి తీసుకుని నాయ్యం చేయాలని ముఖ్య మంత్రి ని పలువురు కోరుతున్నారు. గతంలో విజి వెంకట రెడ్డి ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పై కేసు పెట్టిన సంధర్భంలో జోసెఫ్ సస్పెండ్ లో ఉన్నారు, కేసు పెట్టె సందర్భంలో ప్రతి ఒక్క ఫైల్ ప్రాసెస్ చేసిన అధికారులు మాత్రం ఇంకా విధుల్లో కొనసాగుతున్నారు.మరి ముఖ్య మంత్రి జరిగిన నిజ నిజాలని పరిశీలించి అవినీతి లో ఎటువంటి సంబంధం లేని వారిని విధుల్లోకి తీసుకుని అవినీతి చేసే క్రమంలో గత పాలకులకు సహకరించిన అధికారుల పై చర్యలు తీసుకొవాలని ప్రజా సంఘాల నాయకులు, ప్రజలు కోరుచున్నారు. మరి చూడాలి అవినీతి అధికారులకు న్యాయం జరుగుతుందో లేక అవినీతి జరిగిన సమయంలో సహకరించక సస్పెన్షన్కు గురైన అధికారులకు న్యాయం జరుగుతుందో వేచి చూడాలి.

## సర్వేను సకాలంలో పూర్తి చేయాలి

### డిపిఓ ప్రభాకర్ రెడ్డి



సి.కె.దిన్నె, మేజర్‌న్యూస్ : ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ఆదేశాల మేరకు పంచాయతీ కార్యదర్శులు మరియు ఇంజనీరింగ్ అసిస్టెంట్ లు ఓడిఎఫ్ ప్లస్ సర్వే ను ఈ నెల చివరి లోపు పూర్తి చేయాలని జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్ రెడ్డి గారు సూచించారు. సీకే దిన్నె మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు మరియు ఇంజనీరింగ్ అసిస్టెంట్ లతో నిర్వహించిన సమావేశంలో డిపిఓ మాట్లాడుతూ ఇంజనీరింగ్ అసిస్టెంట్ లు ఇంటింటి సర్వే చేపట్టి ఓడీప్లస్ సర్వే పూర్తి చేయాలి. అలాగే డయేరియా వ్యాధి ప్రబల కుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలి అని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. ఈ సమావేశంలో డీపీఅర్సీ జిల్లా కో ఆర్డినేటర్ రమణా రెడ్డి, పిఓపిఆర్డి శ్రీధర్ , పంచాయతీ కార్యదర్శులు మరియు ఇంజనీరింగ్ అసిస్టెంట్ లు పాల్గొన్నారు.

## జిల్లాను అభివృద్ధి పథంలో నడిపిస్తాం

మొదటిపేజీ తరువాయి

అనుగుణంగా, జిల్లా కలెక్టర్ సూచనలు, ఆదేశాల మేరకు ప్రజలు, ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారుల సహకారంతో జాయింట్ కలెక్టర్ గా కర్తవ్య నిబద్ధతతో ఉద్యోగ ధర్మాన్ని నెరవేరుస్తూ జిల్లాను రాష్ట్రంలోనే ఆదర్శవం తంగా అభివృద్ధి పథంలో నడిపిస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను.. ప్రజలకు సంతృప్త స్థాయిలో అందేలా కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. అనంతరం పలువురు జిల్లా అధికారులు, ప్రముఖులు, పాత్రికేయులు, తదితరులు పుష్ప గుచ్చాలతో స్వాగతం పలికి జిల్లా కలెక్టర్ కు తమ అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డిఆర్వో గంగాధర్ గౌడ్, పులివెం దుల, బద్వేలు డివిజన్ల ఆర్డీవోలు వెంకటేష్, చంద్రమోహన్, ఐఅండ్‌పీఆర్ ఎడి పి. వేణుగోపాల్ రెడ్డి, కలెక్టరేట్ పరిపాలన అధికారి విజయ్ కుమార్, పలువురు జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎర్ర చందనము అక్రమ రవాణాకు పాల్పడుతున్న ముఠాను అరెస్ట్

మొదటిపేజీ తరువాయి

కేసులు పెట్టి వారిపై హిస్టరీ సీట్లు తెరుస్తామని పదే పదే ఇలాంటి నేరాలకు పాల్పడిన వారిపై పిడి యాక్ట్ అమలు చేస్తామని మైదుకూరు ఎస్ డి పి ఓ వెంకటేశ్వర్లు హెచ్చరించారు ప్రజలు ఎవరికైనా ఇలాంటి సమాచారం తెలిస్తే పోలీస్ వారికి తెలియజేయాలని మీ వివరాలు గోప్యంగా ఉంచి నేరస్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు వారి రాకను గమనించి కొంతమంది గుర్తు తెలియని ముద్దాయిలు నేర స్థలం నుండి పారిపోయినారు వారిని కూడా త్వరలో అరెస్టు చేస్తామన్నారు ఎర్రచందనం స్మగ్లర్లను చేయడంలో చాకచక్యంగా వ్యవహరించిన బద్వేల్ రూరల్ సీఐ విక్రమ్ సింహ రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ జె రవికుమార్ వారిసిబ్బందిని ఎస్పీ హర్షవర్ధన్ రాజు ప్రశంసించారు

## చేనేత రంగానికి పూర్వ వైభవం తీసుకోస్తాం..!!

మొదటిపేజీ తరువాయి



మందికి ఉపాధి అవకాశాలు అందేలా రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలోని మైలవరం మండల పరిధిలో టెక్స్ టైల్ పార్కును ఏర్పాటు చేస్తోందన్నారు.

2005-06 ఆర్థిక సంవత్సరంలో 68.18 ఎకరాల్లో 118 ప్లాట్లతో ఈ పార్క్ ను అభివృద్ధి చేసేందుకు నాంది పలకడం జరిగిందన్నారు. ఇందుకుగాను కేంద్ర ప్రభుత్వం రూ. 5.99 కోట్లు , రాష్ట్ర ప్రభుత్వం 1.39 కోట్లు కలిపి మొత్తం రూ. 7.38 కోట్లను కేటాయించడం జరిగిందన్నారు. ఇప్పటివరకు రూ. 3.85 కోట్లు నిధులను ప్రభుత్వం విడుదల చేయడం జరిగిందన్నారు. కాగా ల్యాండ్ డెవెలప్మెంట్, రోడ్లు, భవనాల నిర్మాణం, క్లినిక్, క్యాంటీన్, పవర్, వాటర్ సప్లై.. తదితర అభివృద్ధి మౌలిక సదుపాయాల పనులకు రూ. 2.78 కోట్లు ఖర్చు చేయడం జరిగిందన్నారు. కాగా.. ఇప్పటికే ఏపీఈడబ్ల్యుఐడిసి, ఆర్డబ్ల్యుఎస్, ఏపీఎస్పీడిసిఎల్ శాఖల ద్వారా సివిల్ వర్క్స్, వాటర్, పవర్ సప్లై పునరుద్ధరణ పనుల కోసం.. రూ. 1.14 కోట్లు వినియోగించేందుకు రాష్ట్ర చేనేత జౌళి శాఖ పరిపాలనా అనుమతులిచ్చిందన్నారు.ఈ టెక్స్ టైల్ పార్కులో యూనిట్ల స్థాపన కోసం ఇప్పటికే 47 మంది దరఖాస్తు చేసుకొని ప్లాట్లు సొంతం చేసుకోగా.. ఇంకా 75 ప్లాట్లు అందుబాటులో ఉన్నాయన్నారు. ఇప్పటికే అన్ని రకాల మౌలిక సదుపాయాలను సమకూర్చడం జరిగిందన్నారు. వారి ఉత్పత్తులకు మార్కెట్ సౌకర్యం కల్పించడానికి ప్రభుత్వం అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించనుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వివిధ రకాలుగా కార్మికులకు రాయితీలు ఇస్తోందని.. వారి ఉత్పత్తులకు మార్కెటింగ్ పరంగా పూర్తి సహకారం అందిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్ఎం ఏపీ ఐఐసి, ఏపీఎస్పీడిసిఎల్, ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీరింగ్, సంబంధిత శాఖల అధికారులు, జిల్లా చేనేత జౌలు శాఖ అధికారులు, చేనేత యూనిట్లు పెట్టె ఎంటర్ ప్రెన్యూర్ లు తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపై అవగాహన



**పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్ :** బుధవారం పెండ్లిమర్రి మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్ రెడ్డి మండలంలోని అందరూ పంచాయతీ కార్యదర్శులకు, ఇంజనీర్ అసిస్టెంట్లకు సమావేశము నిర్వహించి ఈ సమావేశంలో పిఆర్‌వన్‌యాప్ గురించి ఓడిఎఫ్ ప్లస్ గురించి ఫ్రైడే ఫ్రైడే, సీజనల్ వ్యాధుల గురించి సమీక్ష నిర్వహించి ఈ సమీక్షలు ట్యాంకులు శుభ్రం చేయుట మీరు నిల్వ ఉన్నచోట ఆయిల్ బాల్స్ వదలడం కులాయి లీకేజీల అరికట్టడం మొదలగు వాటి గురించి వివరించినారు ఈ కార్యక్రమంలో డిఎల్‌పిఓ రమణారెడ్డి రిసోర్స్ పర్సన్ రాఘవరెడ్డి మండల పరిషత్ అభివృద్ధి అధికారి జగన్మోహన్ రెడ్డి కార్యదర్శులు ఇంజనీర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి, ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు

## కడప జిల్లా తెలుగు యువత అధ్యక్షుడు పుత్తా ఎల్లారెడ్డి



కమలాపురం, మేజర్‌న్యూస్ : రాష్ట్ర పునర్నిర్మాణమే ధ్యేయంగా సీఎం చంద్రబాబునాయుడు శ్రమిస్తున్నారని, కావున తెలుగు యువత సభ్యులందరం కృతజ్ఞతలు తెలుపుతున్నామని తెలుగు యువత జిల్లా అధ్యక్షుడు ఎల్లారెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు, కేంద్రం నుండి రాష్ట్రానికి అధిక నిధులు సాధించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, కడప జిల్లా కొప్పర్తి పారిశ్రామిక వాడకు నిధులను కేటాయింపులో కృషి చేసిన కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డికి జిల్లా తెలుగు యువత అధ్యక్షుడు పుత్తా ఎల్లారెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు..

# అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు బహుమతి ప్రధానం



కలికిరి మేజర్ న్యూస్ : అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు ప్రధానం చేయడం జరిగింది. బుధవారం కలికిరి బాలికోన్నత పాఠశాల నందు 2023 –24 సంవత్సరానికి గాను పదవ తరగతి నందు అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినులకు కలికిరి వాస్తవ్యులైన డాక్టర్ ప్రమీల రాజగోపాల్ రెడ్డి తల్లి, జ్ఞాపకార్థం "కృష్ణమ్మ మెమోరియల్ మెరిట్ స్కాలర్‌షిప్" ద్వారా 576 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచిన ఎం. రుబీనాకు 25 వేల రూపాయలు, 557 మార్కులు సాధించిన బి. వెన్నెలకు 15 వేల రూపాయలు, 550 మార్కులు సాధించి తృతీయ స్థానంలో నిలిచిన టి. సుప్రియకు పదివేల రూపాయలు చెక్కు రూపంలో అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి ఇష్టంగాచదివి తల్లిదండ్రులకు మంచి పేరు తెస్తూ జీవితంలో అత్యంత ఉన్నత స్థానానికి ఎదిగితే తద్వారా రాష్ట్ర అభివృద్ధి దేశ అభివృద్ధి జరుగుతుందని ప్రతి విద్యార్థి కూడా కష్టపడి చదివి ఉపాధ్యాయులకు మంచి పేరు తేవాలని సద్గుణము క్రమశిక్షణ ద్వారా ఇవన్నీ కూడా విద్యార్థులు అలవర్చుకోవాలని విద్యార్థులను ఉద్దేశించి తెలిపారు. ఈ కార్యక్రమంలో కలికిరి గ్రామ సర్పంచ్ ఎల్లయ్య, రెడ్డివారి యోగేష్ రెడ్డి, ఎంఈఓ కరీముల్లా, ప్రధానోపాధ్యాయురాలు ఎన్ జయమ్మ,ఉపాధ్యాయ బృందం, సిఆర్పి సురేష్ కుమార్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్యం స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం



ఓబులవారిపల్లి మేజర్‌న్యూస్: కొర్లకుంట గ్రామపంచాయతీలో పంచాయతీ సెక్రెటరీ రఘురామరాజు పారిశుద్ధ్య కార్మికులతో కలసి జన నివాసాల మధ్య ఉన్న చెత్త దిబ్బలను చెత్త నుండి సంపద కేంద్రాలకు తరలించారు జననివాసాల మధ్య చెత్త దిబ్బలు వేయరాదని మురుగునీటి గుంటల ద్వారా చెత్త దిబ్బల ద్వారా దోమల ఈగలు వ్యాప్తి చెంది డెంగ్యూ మలేరియా డయేరియా లాంటి రోగాలు వ్యాధిని పారిన పడే అవకాశం ఉందని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం మనందరి బాధ్యత అని అన్నారు ఈ కార్యక్రమంలో పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

# జనసేన పార్టీ బలోపేతానికి కృషి

## సీనియర్ నేత దాసరి రవిశంకర్



కడప ఏడురోడ్లు మేజర్ న్యూస్: జనసేన పార్టీ బలోపేతానికి కడప జిల్లా అధ్యక్షుడు, నియోజకవర్గ ఇన్చార్జి సుంకర శ్రీనివాసులు ఎంతో కృషి చేస్తున్నారని ఆపార్టీ పులివెం దుల నియోజకవర్గ నాయకులు దాసరి రవిశంకర్ ఒక ప్రకటనలో తెలిపారు మంగళవారం సుంకర శ్రీనివాసులు పుట్టినరోజు సందర్భంగా వేంపల్లిలో ఉన్న తన కార్యాల యంలో కేక్ కట్ చేసి కార్యకర్తలకు, అభిమానులకు పంచి పెట్టారు అనంతరం సుంకర శ్రీనివాసులుకు రవిశంకర్ శుభాకాంక్షలు తెలిపారు మరిన్ని ఉన్నత పదవులు పొందాలని ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వాన్ని కూడా విజయ వంతం చేయాలని కోరారు.

# ఆధునిక సాహిత్య కృషీవలుడు జాషువా

## ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి



కడప కల్చరల్, మేజర్‌న్యూస్: నా జీవితం వడగాల్పులే అయినా నా కవిత్వం వెన్నెల వెలుగులని, పేదరికం, అస్పృశ్యతే నా గురువులని గుర్రం జాషువా చాటి చెప్పారని ఆచార్య మూల మల్లికార్జున రెడ్డిఅన్నారు.కడప రాజీవ్ కల్చరల్ క్లబ్బులో బుధవారం వైయస్సార్ జిల్లా రచయితల సంఘం ఆధ్వ ర్యంలో జాషువా 53వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. మొదట జాషువా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ అసమ సమాజం బాకులు కుమ్మి నప్పుడు, అంటరానితనం విషాదం చిమ్మినపుడు ఎవరికైనా జాషువా గుర్తుకొస్తారని, ఆధునిక కవుల్లో జాషువా తర్వాతే ఎవరైనా ఎన్న దగిన వారన్నారు.ప్రముఖ సాహి తీవేత్త డాక్టర్ పాలెం వేణుగోపాల్ మాట్లాడుతూ దుర్భర దారిద్ర్యం వెంటాడినప్పుడు, వేదన గుండెల్లో కుతకుత ఉడికినప్పుడు నవయుగ కవి చక్రవర్తి జాషువా రాసిన గబ్బిలం, పిరదౌసి కావ్యాలు జ్ఞాపకం వస్తాయన్నారు. కవి, విశ్రాంత అధ్యాపకులు డాక్టర్ వెల్లాల వెంకటేశ్వరాచారి మాట్లాడుతూ జాషువా మూఢాచారాలపై తిరుగుబాటు చేశారన్నారు. జీవకళ సత్యనారాయణ మాట్లాడుతూ చిన్నప్పటినుండి జాషువాలో సృజనాత్మక శక్తి ఉందని,ఆయన 36 గ్రంథాలే కాకుండా మరెన్నో ఖండ కావ్యాలు రచించారన్నారు. దేవరశెట్టి గంగయ్య మాట్లాడుతూ హరిశ్చంద్ర నాటకంలో కాటిసీను పద్యాలు ఆయనకు అజరామరమైన కీర్తిని సంపాదించి పెట్టాయన్నారు. పట్నం సుబ్బరాయుడు కాటిసీనులోని పద్యాలను అద్భుతంగా ఆలపించారు. కార్యక్రమంలో ఉపాధ్యా యురాలు జ్ఞానాదేవి,కళాకారులు బాలఓబయ్య, తపలిస్ట్ గంగయ్యలు పాల్గొన్నారు.

# ప్రతి సంఘానికి ఆర్థిక సహాయం

## ఆదాయం పెంచుకొని అభివృద్ధి చెందాలి - ఏపీఎం అపర్ణ



**కమలాపురం, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని ప్రతి గ్రామ సమైక్య నుంచి ఆదాయం పెంపొందించుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఏపీఎం అపర్ణ తెలిపారు, బుధవారం స్థానిక మండల వెలుగు కార్యాలయం నందు సమైక్య సభ్యులతో సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ సమావేశమునందు 2023, 24 సంవత్సరానికి సంబంధించిన ఆడి నివేదికను సభ్యులకు చదివి వినిపించమన్నారు, గత సంవత్సర కాలంలో మండల సమైక్య ఆర్థికంగా అభివృద్ధి చెందిందన్నారు అదేవిధంగా 2024 25 సంవత్సరాల సంబంధించి ఆర్థిక ప్రణాళికలను తయారు చేయడం జరిగిందన్నారు, ప్రతి సంఘానికి ఆర్థిక అభివృద్ధి కోసం ఆర్థిక సహాయం అందే విధంగా చూస్తున్నామన్నారు ప్రతి మహిళ తను తీసుకున్న రుణాలతో చిన్న వ్యాపారమైన ఏర్పాటు చేసుకొని ఆర్థిక అభివృద్ధి పొందాలన్నారు అందుకు ప్రతి సంఘం సభ్యులు కృషి చేయాలన్నారు పకృతి వ్యవసాయంపై అవగాహన కలిగి ఉండాలని ప్రతి మహిళ రైతుగా మారి కూరగాయలు ఆకుకూరలు తదితర పంటలను తన ఇంటి ఆవరణంలో ఉన్న కొద్ది పాఠశాలల్లో కూడా పండించుకోవచ్చున్నారు గ్రామ సమైక్య పొదుపు అప్పు రికవరీ సభ్యత్వం వంటి వాటిని బాధ్యతాయుతంగా నిర్వహించుకోవాలని తద్వారా గ్రామ సమ్మెకు సభ్యులు ఆర్థికంగా అభివృద్ధి చెందుకోవాలని ఒంటి విషయాలపై చర్చించడం జరిగిందన్నారు.

# ఎనిమిది మంది పేకాట రాయుళ్లు అరెస్ట్

వీరబల్లి మేజర్‌న్యూస్ : మండలంలోని వీరబల్లి పంచాయతీలో ఆసాది వాండ్లపల్లి సమీపంలో 8 మంది పేకాట ఆడుతుండగా సమాచారం మేరకు ఎస్ఐ చంద్రమోహన్ తన సిబ్బందితో వెళ్లి అరెస్టు చేశారు. వారి వద్ద నుండి రూ.6930 స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వీరిపై కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు పరుస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# వైవీయూలో జాబ్ మేళా,32 మందికి ఉద్యోగాలు



కడప వైవీ యూ మేజర్ న్యూస్: యోగివేమన విశ్వవిద్యాలయంలో జాబ్ మేళ ను ఉపకులపతి ఆచార్య కె. కృష్ణారెడ్డి, కులసచివులు ఆచార్య ఎస్ రఘునాథరెడ్డి, ఆచార్య తప్పెట రామప్రసాద రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ విశ్వవిద్యాలయం సమాజ ఉపయోగికంగా పనిచేస్తుందన్నారు. విశ్వవి ద్యాలయానికి మరిన్ని కంపెనీలను ఆహ్వానించి ఇక్కడ చదువుతున్న విద్యార్థులతోపాటు బయట వారికి కూడా ఉద్యోగ అవకాశాలు కల్పించే బాధ్యతను తీసుకున్నామని తెలిపారు.రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎస్ రఘునాథరెడ్డి మాట్లాడుతూ ఉద్యోగాలకు ఎంపికైన వారు అంకితభావంతో పనిచేస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. ఆచార్య తప్పెట రామప్రసాద రెడ్డి మాట్లాడుతూ విశ్వవిద్యాలయానికి వచ్చినకంపెనీలు విశ్వసనీయమైనవని అందులో ఉద్యోగాలు పొందితే దీర్ఘకాలం కొనసాగవచ్చన్నారు. ప్లేస్మెంట్ సెల్ సంచాలకులు ఆచార్య ఎల్ వి రెడ్డి మాట్లాడుతూ నిరంత రం విద్యార్థుల ప్రయోజనకరంగా ప్లేస్మంట్ సెల్ పనిచేస్తుందన్నారు. భవిష్యత్తులో మరిన్ని ఉద్యోగ ఎంపికలను నిర్వహిస్తామని తెలిపారు. టీసీఎల్ డైరెక్టర్ శివకుమార్, అపోలో ఫార్మసీ కంపెనీ హెచ్ ఆర్ శశికాంత్ కుమార్ లు ఇంటర్వ్యూలు నిర్వహించారు.32 మంది యువతను ఉద్యోగాలకు ఎంపిక చేశారు. తమ సంస్థల్లో ఉద్యోగాలకు ఎంపికైన వారికి వేతనంతో పాటు మరిన్ని ప్రయోజనాలు కల్పిస్తున్నామని తెలిపారు. కంపెనీల గురించి వివరించారు.

# అధికారులు మీ జాడ ఎక్కడ?

## బోసిపోతున్న సచివాలయాలు.. ఇష్టారాజ్యంగా అధికారులు
## సచివాలయాలపై పర్యవేక్షణ కరువు .. అధికారుల కోసం ప్రజల ఎదురుచూపులు,,

పుల్లంపేట, మేజర్‌న్యూస్: అధికారులు మీ జాడ ఎక్కడ అని సచివాలయాలకు పనిమీద వచ్చే ప్రశ్నిస్తున్నారు. గత ప్రభుత్వంలో లక్షల రూపాయలు ఖర్చు చేసి గ్రామస్థాయిలో పెద్దపెద్ద భవనాలు నిర్మించి సచివాలయాల ఏర్పాటు అధికారులను నియమించారు. అయితే ప్రస్తుతం ఆ సచివాలయాలలో అధికారుల జాడ మాత్రం కనిపించడం లేదు. ప్రస్తుతం ఎన్నికలు ముగిసి ఉండడం, ఎన్నికల విధులలో భాగంగా అధికారులు మండలాలకు వచ్చి ఉండడం, వారు నేడో రేపు తిరిగి వెళ్లిపోయే అవకాశం ఉందని భావిస్తున్న సచివాలయ అధికారులు ఎవరికి ఇష్టం వచ్చినట్లు వారు ప్రవర్తిస్తున్నారు. పుల్లంపేట మండలంలో ఒకటి రెండు సచివాలయాల్లో తప్ప ఎక్కడ అధికారుల హాజరు కనిపించడం లేదు. ఒకవేళ సచివాలయాల తలుపులు తెరుచుకున్న అందులో ఎవరో ఒకరు ఉంటారు తప్ప పూర్తిస్థాయి అధికారులు మాత్రం హాజరయ్యే పరిస్థితి కనిపించడం లేదు. ముఖ్యంగా కొమ్మనవారిపల్లి సచివాలయంలో అయితే 11 దాటిన ఎవరో ఒక్క అధికారి తప్ప మిగిలిన వారు అస్సలు కనిపించరు. ప్రజలు ఏదైనా పనిమీద వస్తే మాత్రం మండల కేంద్రంలో ఉంటారు, లేదా ఫీల్డ్ పై ఉంటారని కాకమ్మ కథలు చెప్పడం తప్ప ప్రజలకు మాత్రం అందుబాటులో ఉండడం లేదు. ఇలా ఒక్కరోజు కాదు ప్రతిరోజు ఇదే తంతు. ఇదే విషయంపై స్థానిక నాయకులు కూడా సచివాలయాలను పరిశీలించి ఇక్కడ అధికారులు అందుబాటులో లేకపోవడం చూసి ఆశ్చర్యం వ్యక్తం చేసిన సందర్భాలు కూడా చాలా ఉన్నాయి. మరి సచివాలయాల్లో విధులు నిర్వహించవలసిన అధికారులు సచివాలయాల్లో ఉండకుండా మరి ఎక్కడ పని చేస్తున్నారో అర్థం కావడం లేదని పలువురు ప్రశ్నిస్తున్నారు.



తెరుచుకొని రైతు భరోసా కేంద్రం

బుధవారం నాడు 11 గంటల సమయం దాటిన కొమ్మనవారిపల్లి రైతు భరోసా కేంద్రం తలుపులు తెరుచుకోలేదు. మరి సంబంధిత అధికారులు వస్తేనే తెరుచుకుంటుందో లేక ఎప్పుడు తాళాలు వేసి ఉంటుందో తెలియదు కానీ రైతులకు అందుబాటులో రైతు భరోసా కేంద్రాలని లక్షల రూపాయలతో భవనాలు నిర్మించి వాటికి అందంగా తాళాలు వేసి ఉత్సవ విగ్రహాలుగా దర్శనమిస్తున్నాయి. మరి అధికారులకు కార్యాలయాలు తెరిచే తీరిక లేదో లేక మమ్మల్ని ఎవరేం చేస్తారని నిర్లక్ష్యము తెలియదు కానీ కొమ్మనవారిపల్లి పంచాయతీలో సచివాలయాలలోనూ, రైతు భరోసా కేంద్రాలలోనూ అధికారులు కనిపించడం లేదని ప్రజలు అతి త్వరలో పోస్టర్లు కూడా విడుదల చేసే అవకాశం ఉన్నట్లు స్థానికులు తెలియజేస్తున్నారు. మరి ఉన్నతాధికారులు స్పందించి ప్రజలకు అందుబాటులో అధికారులు ఉండేలా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# ఇరిగేషన్ మంత్రిని కలిసి ఎమ్మెల్యే మాధవి



కడప బ్యూరో, మేజర్‌న్యూస్: శాశ్వత తాగు నీటి పరిష్కారం కోసం ఇరిగేషన్ మంత్రిని రామనాయుడుతో చర్చించిన కడప నియోజవర్గ ఎమ్మెల్యే ఆర్ మాధవి, కడప పార్లమెంటు అధ్యక్షులు ఆర్ శ్రీనివాస రెడ్డిలు కలసి కడప నగరంలోనీ త్రాగునీటి కోసం ప్రజలు పడుతున్న ఇబ్బందులను మంత్రికి వివరించారు. ప్రపంచ బ్యాంకు ఇచ్చే నిధులతో పెన్నా నదిపై తలపెట్టిన చెక్ డ్యంలు నిర్మాణం చేయాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వంలో తాగు నీటి కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని ఆ సమయంలో పట్టించుకునే నాథుడే లేరని అన్నారు. కడప నగర ప్రజల తాగునీటి శాశ్వత పరిష్కారం చేయాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు.

# సబ్ కలెక్టర్ గా వైకోమ్ నిధియా దేవి బాధ్యతలు



రాజంపేట, మేజర్ న్యూస్‌బీ రాజంపేట సబ్ కలెక్టర్‌గా వై కోమ్ నిధియా దేవి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఆఫీస్ అడ్మినిస్ట్రేషన్ అధికారిని సుజాత సబ్ కలెక్టర్ కు పుష్పగుచ్చం ఇచ్చి ఆహ్వానించారు. వేద పండితుల ఆశీర్వాదం అనంతరం ఆమె బాధ్యతలు స్వీకరించారు. ఉమ్మడి అనంతపురం జిల్లా పరిషత్ సీఈవోగా పనిచేస్తున్న ఆమెను రాజంపేట సబ్ కలెక్టర్‌గా ప్రభుత్వం నియమించింది. రాజంపేట కోడూరు, తహసిల్దార్లు, అధికారులు ఆమెను మర్యాదపూర్వకంగా కలిశారు.

# నవ వధువు అనుమానాస్పద మృతి



మదనపల్లె క్రైమ్, మేజర్‌న్యూస్: మదనపల్లె పట్టణం, నీరుగట్టువారిపల్లె సమీపంలోని బాబుకాలనీ, వెంకటేశ్వర పురంలో నవ వధువు అనుమానస్పద స్థితిలో మృతి చెందడం బుధవారం కలకలం రేపుతోంది. మదనపల్లె తాలూకా ఎస్ఐ రవికుమార్ తెలిపిన వివరాల మేరకు.. వెంకటేశ్వర పురంలో ఉంటున్న శ్రీనివాసులు, ఉష దంపతుల కుమారుడు మణికంఠ, ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని రామ్ నగర్ కు చెందిన వెంకటరమణ, లక్ష్మిదేవి ల కుమార్తె సాయిప్రియ (20) లు ఆరు నెలలక్రితం ప్రేమ వివాహం చేసుకున్నారు. పెళ్లయినప్పటి నుంచి గొడవలు జరుగుతున్నా సర్దుకుపోతూ కాపురం చేస్తూనే వచ్చింది సాయిప్రియ. భర్త మణికంఠ దుర్వ్యసనాలకు బానిసైనప్పటికీ ప్రేమ వివాహం కావడంతో పుట్టింటికి వెళ్లలేక లోలోపలే మదనపడుతూ కష్టమైన కాపురాన్ని నెట్టొకొచ్చింది. మంగళవారం అర్ధరాత్రి భర్త కొట్టడంతో చనిపోయిందని అనుమానాలు ఉన్నాయని మృతురాలి తల్లి, కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. కమ్మికి ఉరేసు కున్నట్లు చిత్రీకరించి, మృత దేహం మెడకు చీరచుట్టారని, నా కూతురిని చంపేశారంటూ మృతురాలి తల్లి లక్ష్మీదేవి కన్నీరు మున్నీరుగా విలపిస్తుండడం పలు అనుమానాలకుతావిస్తోంది. ఘటన సమాచారం అందుకున్న మదనపల్లె తాలూకా పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. ఈ మేరకు మృతిరాలి తల్లి లక్ష్మిదేవి ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రవికుమార్ తెలిపారు.

# ఆర్డీవో కార్యాలయంలో జరిగిన అగ్ని ప్రమాదాన్ని పరిశీలించిన స్పెషల్ చీఫ్ సెక్రెటరీ సిసోడియాలి



మదనపల్లె మేజర్‌న్యూస్: మదనపల్లె ఆర్డీవో కార్యాలయంలో జరిగిన అగ్ని ప్రమాదాన్ని మంగళవారం స్పెషల్ చీఫ్ సెక్రెటరీ (రెవెన్యూ) సిసోడియా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, ట్రాన్స్కో జేయండీ చక్రధర్ బాబు, ఎస్పీ విద్యాసాగర్ నాయుడు, తదితరులు స్పెషల్ సిఎస్ తో పాటు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా స్పెషల్ సీఎస్ (రెవెన్యూ) సిసోడియా మాట్లాడుతూ.... అగ్ని ప్రమాదానికి గల కారణాలను పూర్తిస్థాయిలో విచారణ చేపట్టడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంపై చాలా సీరియస్ గా ఉందని, అగ్ని ప్రమాదానికి గల కారణాలను త్వరితగతిన గుర్తించి బాధ్యులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఆదివారం అర్ధరాత్రి ఎన్ని గంటలకు అగ్నిప్రమాదం సంభవించింది. ఆ సమయంలో కార్యాలయంలో ఎవరెవరు ఉన్నారు. షార్ట్ సర్క్యూట్ ఎలా జరిగింది. ఇన్వెటర్లు ఎక్కడెక్కడ ఉన్నాయి. సబ్ కలెక్టర్ చాంబర్ ఎక్కడ. వంటి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అగ్ని ప్రమాదం జరిగిన 22 (ఎ ) విభాగానికి సంబంధించిన గదిలోని కాలిపోయిన ఫైళ్లను క్షుణ్ణంగా పరిశీలించి అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయం చుట్టు ప్రక్కల మరియు ఆర్డీవో కార్యాలయపు వెలుపలి వైపు చుట్టూ ప్రహరీ గోడను పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మదనపల్లె రాయచోటి ఆర్డీవోలు, తాసిల్దార్ లు, సర్వేయర్లు, తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.SURYAA.com
గత 17 సంవత్సరాల నుంచి దిగ్విజంగా నడుపబడుతున్న
సూర్య దినపత్రికకు విలేకరులు కావలెను
కడప జిల్లా - కలెక్టరేట్, ఎర్రముక్కపల్లి, రిమ్స్, దువ్వూరు, ప్రొద్దుటూరు రూరల్, వి.ఎన్.పల్లి, ముద్దనూరు, కొండాపురం, దువ్వూరు.
అన్నమయ్య జిల్లా : తంబళ్ళపల్లి, మొలకల చెరువు, గుర్రంకొండ, సంబేపల్లి, కలకడ.
సంప్రదించాల్సిన నెంబర్లు :
9177345622, 9491490468, 8897594213

# ముఖ్యమంత్రిని కలసిన ఓబుళాపురం రాజశేఖర్



**కలసపాడు మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును సచివాలయంలో ఆయన ఛాంబర్‌లో బుధవారం కలిసిన 2019 బద్వేల్ టిడిపి అభ్యర్థి డాక్టర్ ఓబుళాపురం రాజశేఖర్ బద్వేలు పరిస్థితులను, సమస్యలను చంద్రబాబుకి వివరించడం జరిగింది. ముఖ్య మంత్రి చంద్రబాబు సానుకూలంగా స్పందించారని ఆయన తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలని కోరినట్లు ఆయన తెలిపారు. ఎన్నికల సమయంలో కష్టపడిన ప్రతి కార్యకర్త గుర్తించాలని కోరారు.

# ఏపీ ప్రజలు, యువతకు ముందు అన్ని మంచి రోజులే

**తెలుగు యువత నియోజకవర్గం అధ్యక్షులు నాదెండ్ల అరుణ్ తేజ్**



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వానికి ఏపీ ప్రజలు అపూర్వ విజయాన్ని అందించినందుకు మంచి ఫలితం దక్కిందని మదనపల్లి నియోజకవర్గం తెలుగుయువత అధ్యక్షులు నాదెండ్ల అరుణ్ తేజ తెలిపారు.బుధవారం టిడిపి రాజంపేట పార్లమెంట్ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని నిరుద్యోగులకి మరియు యువతకి మంచి రోజులు రాబోతున్నాయని స్పష్టంగా తెలుస్తున్నదన్నారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి,జీవనాడి పోలవరం ప్రాజెక్టుల పూర్తి కోసం ఈ ఏడాది ఆంధ్రప్రదేశ్ పునర్నిర్మాణానికి రూ.15000 కోట్లు,అధిక నిధుల కేటాయించి వైజాగ్ – చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ కు మరియు ఏడు వెనుకబడిన జిల్లాలకు ప్రత్యేక నిధులు ఆంధ్రప్రదేశ్ పునర్నిర్మాణానికి కట్టుబడిన ఎన్డీఏ ప్రభుత్వానికి రాష్ట్ర ప్రజల తెలుగు యువత తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నా మన్నారు. కార్యక్రమంలో రాజంపేట పార్లమెంట్ ప్రధానకార్యదర్శి అయూబ్ బాషా, మదనపల్లి నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు నాదెండ్ల అరుణ్ తేజ,తంబళ్లపల్లి తెలుగు యువత అధ్యక్షులు శ్రీనాథ్ రెడ్డి, మదనపల్లి నియోజకవర్గ ప్రధానకార్యదర్శి షేక్ బావాజాన్, నారాయణ, శివకుమార్, ఐటీడీపీ గగన్ నాయుడు తెలుగు యువత సభ్యులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో సంకటహరచతుర్థి



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** పట్టణంలోని రామిరెడ్డి లేఔట్ నందు వెలసిన శ్రీవరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం నందు బుధవారం సంకట హర చతుర్థిని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఇందులో భాగంగా స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించి విశేషపూజలు చేశారు. అనంతరం నిర్వహించిన వ్రతంలో దంపతులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అర్చకులు మాట్లాడుతూ సంకటహరచతుర్థి రోజున వినా యకుడిని పూజిస్తే భక్తుల కష్టాలు తొలగిపోతాయన్నారు. ఇది ఎంతో పవిత్రమైన కార్యక్రమం అన్నారు. వ్రతంలో పాల్గొన్న దంపతులకు, మహిళల కు స్వామివారి ఆశీస్సులు మెండుగా ఉంటాయన్నారు. సంకటహరచతుర్థి రోజున స్వామి వారి దర్శనానికి విచ్చేసిన భక్తులకు ఆలయ కమిటీ తీర్థ, ప్రసాదాలను అందజేసింది. కార్యక్రమంలో భక్తులు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# బాలికల్లో చైతన్యం అన్ని సమస్యలకు పరిష్కారం



**చిట్వేలి మేజర్ న్యూస్** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం బాలికల్లో చైతన్యంతోనే అన్ని సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని చిట్వేల్ ప్రాజెక్టు సిడిపిఓ రాజేశ్వరి తెలిపారు. బుధవారం చిట్వేల్ మండలం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 100 రోజుల మిషన్ శక్తి అవగాహన కార్యక్రమాల్లో భాగంగా అమ్మాయిలు ఎదుర్కొనే అనేక సమస్యలపై చర్చించడం జరిగింది. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన చిట్వేల్ సిడిపిఓ రాజేశ్వరి మాట్లాడుతూ అమ్మాయిలు... మీ శరీరం మీకు మాత్రమే చెందినది కావున ఎల్లప్పుడూ సురక్షితంగా ఉండే హక్కు మీకు ఉందని, మన శరీరంలో బుగ్గలు, పెదవులు, చెస్ట్, వీపు కింది భాగము, తొడల మధ్య లాంటి ఎవరు ముట్టకూడని శరీర భాగములను ఎవరైనా ముట్టుకోవడానికి ప్రయత్నించి నట్లయితే గట్టిగా అరచి వద్దు... లేదు... నో అని చెప్పి దూరంగా సురక్షిత ప్రదేశానికి వెళ్లాలని సూచించారు. బలవంతంగా బాల్య వివాహం చేయాలని చూస్తే ఆడపిల్లల తక్షణ సహాయం కొరకు 1098 చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్‌కు సంప్రదించాలని తద్వారా తక్షణం సహాయం పొందవచ్చని తెలిపారు. ఆడపిల్ల కడుపులో పడినప్పటి నుండే బ్రూణ హత్యల పేరుతో కడుపులో పిండాన్ని చంపేసే రోజులని, ఇలాంటి మూడనమ్మకాన్ని ఎదిరించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిదని స్పష్టం చేశారు. ఆడపిల్ల అయినా, మగ పిల్లవాడు అయినా సమానంగా చూడడంతో పాటు అవకాశాల్లో సమానత్వాన్ని పాటించ గలిగితే ఆడపిల్లలు అద్భుతాలు సృష్టిస్తారని కొనియాడారు. కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు ప్రసాద్, ఐసిడిఎస్ గ్రేడ్ 2 సూపర్వైజర్ సురేఖ రాణి, బయాలజీ అధ్యాపకులు, చిట్వేల్ ప్రాజెక్టు బిపిసి ధనలక్ష్మి బాలికలు పాల్గొన్నారు.

# గ్రంథాలయ పితామహునికి నివాళి



**అట్లూరు, మేజర్ న్యూస్:** అట్లూరు మండలం లోని గ్రంథాలయంలో బుధవారం గ్రంథాలయ అధికారి సుధాకర్ ఆధ్వర్యంలో గ్రంథాలయ పితామహుడు అయ్యంకి వెంకటరమణ134వ జయంతిని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు అనంతరం గ్రంథాలయ అధికారి సుధాకర్ మాట్లాడుతూ గ్రంథాలయ అభివృద్ధికి అయ్యంకి వెంకటరమణ ఎనలేని కృషి చేశారన్నారు 1934 నుండి 1948 సంవత్సరం మధ్యకాలంలో కోస్తాంధ్రలో అనేక గ్రంథా లయాలను స్థాపించారని, పుస్తకం విలువ తెలిసిన మహనీయుడని తెలుగు నాట పెద్ద ఎత్తున ఉద్యమాన్ని నడిపి గ్రంథాలయాలు ఏర్పాటు చేసేందుకు కారణమయ్యారని గ్రంథాలయ అధికారి సుధాకర్ పేర్కొన్నారు. అనంతరం ఆయన చేసిన సేవలు గురించి కొనియాడుతూ విద్యార్థులకు తెలియజేశారు. కార్యక్రమంలో హై స్కూల్ విద్యార్థులు, తెలుగు ఉపాధ్యా యులు గౌరీ శంకర్, గ్రంథాలయ పాఠకులు వెంకటసుబ్బయ్య, కాశయ్య తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు నైపుణ్యం, మోడీ సహకారంతో ఏపీ అభివృద్ధికి బాటలు

**టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బోడెం భాను యాదవ్ కితాబు**



**పెద్దమండ్యం,మేజర్ న్యూస్ :** 2024–25 కేంద్ర బడ్జెట్లో రూ.15 వేల కోట్లు ఏపీ రాజధాని అమరావతి అభివృద్ధి కోసం నిధులు కేటాయించడం హర్షిణీయమని టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బోడెం భానుయాదవ్ కితాబు నిచ్చారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లా డుతూ ఆంధ్రుల జీవనాడి పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయుటకు కేంద్ర ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అందించేందుకు సుముఖత తెలపడం, వైజాగ్ – చెన్నై ప్రత్యేక కారిడారుకు నిధులు మంజూరు చేయడం, రహదా రుల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించడం, కేంద్రం నుండి నిధులు విడుదల చేయడానికి ఎన్డీఏ ప్రభుత్వం మద్దతు ఇవ్వడం ఆంధ్ర రాష్ట్రానికి శుభపరిణామమన్నారు.ఇచ్చిన మాట ప్రకారం ఏపీ అభివృద్ధికి కేంద్ర బడ్జెట్లో అధిక నిధులు కేటాయించి ప్రధాని మోడీ కూటమి ధర్మం పాటించారని కొనియాడారు. రాష్ట్ర పునర్నిర్మాణమే ధ్యేయంగా సీఎం చంద్రబాబు నాయుడు శ్రమిస్తున్నారని తెలిపారు. ఆయన సారథ్యంలో రాష్ట్రం అన్నిరంగాల్లో గణనీయమైన అభివృద్ధి సాధిస్తుందని ఆకాంక్షించారు. కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ నాయకులు తెలుగు యువత నాయకులు పాల్గొన్నారు.

# ఇండ్ల వీరారెడ్డిని పరామర్శించిన రెడ్యం దంపతులు



**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్** దువ్వూరు మండలం, గుడిపాడు గ్రామానికి చెందిన మా సమీప బంధువు ఇండ్ల వీరా రెడ్డి ప్రొద్దుటూరు పట్టణంలోని కె. వి. ఆర్ ఆసుపత్రి లోని ఐసీయూలో చికిత్స పొందుతున్నారు. వైసిపీ నేత, ఏపీ ఎస్ ఆర్టీసీ మాజీ జోనల్ చైర్మన్ రెడ్యం వెంకట సుబ్బారెడ్డి, ఆయన సతీమణి రెడ్యం లక్ష్మి ప్రసన్న బుధవారం సాయంత్రం పరామర్శించి జరిగిన విషయా లను అడిగి తెలుసుకొని వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. సంబం ధిత వైద్యులు డా. శ్రావణ కుమార్ రెడ్డి తో చర్చించి మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి త్వరిత గతిన కోలుకునేటట్లు చేయాలని ప్రార్థించినట్లు రెడ్యం దంపతులు తెలిపారు

# ఒకే కుటుంబంలో ముగ్గురికి డయేరియా

**ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ సంపత్ కుమార్**



**బ్రహ్మంగారిమఠం మేజర్ న్యూస్** మండల కేంద్రంలోని కక్కయ్య మఠం సమీపం కాలనీలో ఒకే ఇంటిలో మున్నేల్లి రాణమ్మ, కూతురు లక్ష్మీదేవి, కొడుకుకు మూడు రోజుల నుండి విరేచనాలు కావడంతో కడపలోని ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి వైద్య పరీక్షలు చేయించుకున్నట్లు తెలిసింది. బుధవారం ఆశ, ఏఎన్ఎంల ద్వారా విషయం తెలుసుకున్న స్థానిక ప్రాథమిక విద్యాధికారి డాక్టర్ సంపత్ కుమార్ వైద్య సిబ్బందితో వచ్చి పరిశీలించారు. కలుసిత నీరు, కలుచిత భోజనం జరిగిందా అనే విషయాలను అడిగి తెలుసుకొని డయేరియాగా గుర్తించి మెరుగైన వైద్యం కొరకు వైద్య కేంద్రానికి తీసు కెళ్లడం జరిగింది. అనంతరం పంచాయతీ కార్యదర్శి ప్రభాకర్ రావు, 5వవార్డ్ మెంబర్ వజ్రాల బ్రహ్మయ్య పరిసరాలను పరిశీలించి పంచాయతీ సిబ్బందితో బ్లీచింగ్ పౌడర్ పరిసర ప్రాంతాల్లో పిచికారి చేయించారు. మరొకరు కక్కయ్య మఠం సమీపంలో ఉంటున్న ఒక కుటుంబంలోని ముగ్గురి కి కూడ విరేచనాలు కావడంతో స్థానిక ప్రాథమిక వైద్యశాలను సంప్రదించ కుండానే బద్వేలు ఆసుపత్రులకు వెళ్లినట్లు బంధువులు వైద్య సిబ్బందికి తెలిపారు. కలుషిత నీటితో డయేరియా వచ్చిందనడంతో వెంటనే స్పందించిన 5వవార్డు మెంబర్, పంచాయతీ సెక్రటరీ కలుషితమవుతున్న మంచినీటి పైపులకు మరమ్మతులు చేయించారు. అనంతరం కొళాయి నీటిని పంచాయతీ సెక్రటరీ ప్రభాకర్ రావు పరీక్షలకు పంపించగా నీరు కలిసితం కాలేదని సెక్రెటరీ తెలిపారు. కార్యక్రమంలో సూపర్వైజర్, ఏఎన్ఎంలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** ప్రజల శ్రేయస్సుకోసం తొలి ప్రాధాన్యత నిస్తున్నట్లు కురవంక సర్పంచ్ పసుపు లేటి చలపతి పేర్కొన్నారు. బుధవారం కురవంక పంచాయతీకి చెందిన, పొన్నీటి పాళ్యంలో నివాస ముంటు న్న ప్రజలు వీధిదీపాలు లేకపోవడంతో తాము చాలా ఇబ్బంది పడుతున్నామని స్థానిక గ్రామ సచివాలయ సిబ్బందికి విజ్ఞప్తి చేశారు. ఈ సమస్య సర్పంచ్ చలపతి దృష్టికి రావడంతో సత్వరమే స్పందించిన ఆయన 50 వీధిదీపాలను విద్యుత్ సిబ్బంది చేత ఏర్పాటు చేయించారు.ఈ సందర్భంగా సర్పంచ్ పసుపులేటి చలపతి మాట్లాడుతూ ప్రజలు నమ్మకంతో ప్రజాప్రతినిధులను ఎన్ను కుంటారని, వారి సమస్యలను పరిష్కరించినప్పుడే మన నాయకత్వం మీద వారికి నమ్మకం కలుగుతుందన్నారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి వారికి చేదోడు వాదోడుగా నిలుస్తున్నామన్నారు. పంచాయతీ ప్రజల సమస్యలను పరిష్కరించడం ప్రజాప్రతినిధిగా తన బాధ్యత అన్నారు. పంచా యతీలోని ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామని,మౌలిక సదు పాయాలు కల్పనకు పెద్దపీట వేస్తున్నామని వెల్లడించారు.

## ఆంధ్రప్రదేశ్ పునర్నిర్మాణానికి
# సీఎం చంద్రబాబు శ్రీకారం

**బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి గుత్తికొండ త్యాగరాజు**



మదనపల్లె, మేజర్‌న్యూస్ : తంబళ్లపల్లి నియోజకవర్గం,ములకలచెరువు మండలం, దేవళం చెరువు గ్రామ కస్పా నందు జరిగిన టిడిపి,జనసేన,బీజేపీ సమావేశంలో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి 15 వేల కోట్లు కేటాయించి పోలవరం, అమరావతికి, రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజీ ఇచ్చి సహకారం అందించిన మోదీ ప్రభుత్వానికి టిడిపి బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి గుత్తికొండ త్యాగరాజు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ ప్రభుత్వంలో పడకేసిన పోలవరం,అమరావతి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి నోచుకోకుండా 30 సంవత్సరాల వెనక్కి వెళ్లిన ఆంధ్రప్రదేశ్ పునర్నిర్మాణమే ధ్యేయంగా నవ్యాంధ్ర నిర్మాత,పోలవరం,అమరావతి అభివృద్ధికి పరుగులు పెట్టిస్తున్న నారా చంద్రబాబు నాయుడుకి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రసీదు శ్రీనివాసులు, శంకర, ఉత్తంనాయుడు, రాము,లక్ష్మీపతి,మారపరెడ్డి,బుజ్జి,మధు,శ్రీకాంత్,సాయి,చలపతి,మస్తానప్ప,ఈశ్వర్ రెడ్డి,నాగరాజులు పాల్గొన్నారు.

# సమస్యల వలయంలో పెద్దాసుపత్రి

**ఆసుపత్రి ఆవరణంలో ఆటోల స్టాండ్ - ఆసుపత్రిలో వ్యక్తిని కట్టేసి కొట్టడంపై విచారణ**
**భవనాల మధ్యలోని మురికి కుంటలో దోమలు - మూలన పడిన ఆర్ఓ ప్లాంట్**
**తాగునీరు లేక రోగులు అవస్థలు**







**రాయచోటి, మేజర్ న్యూస్:** రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రిలో సమస్యలు తిష్టవేశాయని చెప్పవచ్చును. ఈ సమస్యలు పరిష్కరించడంలో ఆసుపత్రి వర్గాలు విఫలం అయ్యారని చెప్పవచ్చును. రాయచోటి అన్నమయ్య జిల్లా కేంద్రం కావడం, ఈ ఆసుపత్రికి వివిధ ప్రాంతాల నుంచి అధికంగా రోగులు రావడంతో గత ప్రభుత్వం 50 పడకలుగా ఉన్న ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా మార్చడం జరిగింది. 100 పడకల ఆసుపత్రిగా అప్ గ్రేడ్ అయినా కూడా సమస్యలు వెంటాడుతున్నాయి. ముఖ్యంగా ఆసుపత్రి ఆవరణంలోనే ఆటోలు నిలుపుతున్నారు. ఇలా ఎందుకు ఆటోలు నిలుపుతున్నారని ప్రశ్నిస్తే మేము ఇక్కడ ఉండే వారికి మామూలు ఇస్తున్నామని చెబుతున్నారని మాటలు వినవస్తున్నాయి. అంతే కాకుండా ప్రైవేట్ కార్లు, స్కూటర్లు ఈ ఆసుపత్రి ప్రాంగణంలో ఉదయం పూట పార్కింగ్ చేసి సాయంత్రం తీసుకెళ్లుతున్నారు. ఈ విషయంపై ఆసుపత్రి సూపరింటిండెంట్ ను వివరణ కోరగా కొంత మంది రోగులు ఆటోలలో వస్తున్నారని మరికొన్ని ఆటోలు ఇక్కడ నిలుపుతున్నారని వాటిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. అంతే కాకుండా ఆసుపత్రి గేటు ముందర టెంకాయల బండ్లు ఉండటంతో అక్కడ ప్రజలు గుమికూడి ఉంటారు. దీంతో 108 అంబులెన్స్ అత్యవసరంగా ఆసుపత్రిలోకివెళ్లాలంటే కొంత సమయం పడుతున్నది. దీని వల్ల కూడా నష్టం జరిగే అస్కారం లేకపోలేదు. ఆసుపత్రి పునఃప్రారంభం అయిన సమయంలో గేటు ముందర టెంకాయల బండ్లు ఉండేవి కావు. కానీ ప్రస్తుతం టెంకాయల బండ్లు వెలిశాయి. ఈ విషయంలో కూడా ఆసుపత్రి వర్గాలు చర్యలు తీసుకోవాలని పలువురు విజ్ఞప్తిచేస్తున్నారు.

**ఆసుపత్రిలో సెల్ ఫోన్ దొంగలించిన వ్యక్తిని కొట్టడంపై విచారణ :**

గత శుక్రవారం రాత్రి ప్రభుత్వ ఆసుపత్రిలో ఓ వ్యక్తి సెల్ ఫోన్ దొంగలించాడని ఆసుపత్రి సిబ్బంది స్థంభానికి కట్టేసి కొట్టడం జరిగింది.

ఈ సంఘటనపై జిల్లా అధికారులు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కొండయ్యకు ఆసుపత్రిలో వ్యక్తిని కట్టేసి కొట్టడంపై విచారించాలని ఆదేశించడం జరిగింది. అనంతరం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కొండయ్య ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి వ్యక్తిని ఎందుకు కొట్టాల్సి వచ్చిందని ఆసుపత్రి వైద్యులను, నర్సులను సిబ్బందిని విచారించడం జరిగింది. విచారణ అనంతరం నివేదికను జిల్లా కలెక్టర్ కు పంపడం జరిగిందని ఆయన తెలిపారు. సెల్ ఫోన్ దొంగలించిన వ్యక్తిని ఆసుపత్రి సిబ్బంది కట్టేసి కొట్టడం విషయం ఆసుపత్రి సూపరింటెండెంట్ సమాచారం ఇచ్చి ఈ విధంగా చేశారా? లేక నైట్ డ్యూటీ డాక్టర్ కు చెప్పి కొట్టారా? లేక ఎవరికీ చెప్పకుండా కొట్టారా? అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అసలు ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ ఆధీనంలో ఉందా లేదా? సిబ్బందికి భయం లేదని తెలుస్తుందని పలువురు అంటున్నారు.

**ఆసుపత్రి భవనాల మధ్యలో మురికి నీటి కుంట :**

ప్రభుత్వ ఆసుపత్రిలో కొత్త భవనాలు నిర్మించేటప్పుడు నీటి నిల్వ కోసం గుంతను ఏర్పాటు చేశారు. భవనాలు పూర్తి అయిన తర్వాత ఆ గుంతను అలానే వదిలేశారు. అ గుంతలో ప్రస్తుతం నీరు ఆకుపచ్చగా తయారై దోమలకు నిలయంగా మారింది. ఈ విషయంలో పట్టించుకునే వారు లేరు. రోగాలు నయం చేసుకోవడానికి ఆసుపత్రికి వస్తే ఇక్కడ దోమలతో జ్వరాలు వచ్చే పరిస్థితులు ఏర్పడుతున్నాయని రోగులు అంటున్నారు. ఈ మురికి నీటి కుంటను తొలగించడంలో ఆసుపత్రి సూపరింటిండెంట్ చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

**తాగునీరు లేక రోగుల ఇక్కట్లు :**

ప్రభుత్వ ఆసుపత్రిలోని కొత్త భవనాల్లో తాగునీటి వసతి లేక రోగులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. తాగునీరు కావాలంటే బయట నుంచి వాటర్ బాటిళ్లను తీసుకొని వస్తున్నారు. గతంలో పాత భవనాల్లో దాతల

సహకారంతో తాగునీరు ఏర్పాటు చేసినారు. కానీ ప్రస్తుతం కొత్త భవనాల్లో అటు ప్రభుత్వం కానీ, ఇటు దాతలు కానీ తాగునీటి వసతి కల్పించలేదు. దీంతో రోగులు చాలా ఇక్కట్లు పడుతున్నారు. అంతే కాకుండా ఇదే ఆసుపత్రిలో డాక్టర్ లీలావతి పనిచేశారు. అనంతరం రిటైర్డు అయి స్వర్గస్తులయ్యారు. అనంతరం వారి కుటుంబ సభ్యులు డాక్టర్ లీలావతి జ్ఞాపకార్థంగా ఆసుపత్రిలో ఆర్వో ప్లాంటు ఏర్పాటు చేశారు. అ ఆర్వో ప్లాంటు కొంత కాలం పనిచేసి తర్వాత మూలన పడింది. వైద్యాధికారుల నిర్లక్ష్యం వల్ల ఈ ఆర్వో ప్లాంట్ వినియోగంలో లేదు. ఇప్పటికైనా వైద్యాధికారులు ఈ ఆర్వో ప్లాంటును మరమ్మత్తులు చేస్తే వినియోగంలోకి తేవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. లేకపోతే ఎవరైనా దాతల సహకారంతో ఈ ఆసుపత్రిలో తాగేందుకు నీటిని ఏర్పాటు చేయాలని పలువురు రోగులు కోరుతున్నారు

## ఏపీకి కేంద్ర బడ్జెట్ లో అధిక నిధులు కేటాయించడం హర్షదాయకం

**అన్నమయ్య జిల్లా బిజెపి అధికార ప్రతినిధి డాక్టర్ పాలగిరి శ్రీనివాసరాజు**



రాయచోటి, మేజర్ న్యూస్: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో ఆంధ్రప్రదేశ్‌కు అధిక నిధులు కేటాయించడం హర్షదాయకమని అన్నమయ్య జిల్లా బిజెపి అధికార ప్రతినిధి డాక్టర్ పాలగిరి శ్రీనివాసరాజు పేర్కొన్నారు. బుధవారం నాడు పట్టణంలోని ఆయన స్వగృహంలో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ఎన్డీఏ భాగస్వామ్య ప్రభుత్వ మిత్ర ప్రక్షాలు అయినా తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ, బిజెపి పార్టీ, కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ పునర్ నిర్మాణానికి రూ. 15,000 కోట్లు, ఏపీ జీవనాడి పోలవరం ప్రాజెక్టుకి అధిక నిధులు కేటాయింపు ,వైజాగ్ చెన్నై పారిశ్రామిక కారిడార్ నిర్మాణానికి అధిక నిధులు కేటాయింపు, వెనుకబడిన ఉత్తరాంధ్ర, రాయలసీమ, ప్రకాశం జిల్లాల అభివృద్ధికి ప్రత్యేక నిధులను కేటాయించడం పట్ల చాలా సంతోషంగా ఉందన్నారు. మూడవ సారి అధికారంలోకి వచ్చిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీకికి, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.రాష్ట్ర ప్రగతికి అనుభవజ్ఞుడైన పాలకుడు అవసరాన్ని గుర్తించి ప్రజలు అద్భుతమైన రీతిలో పట్టం కట్టి నందుకు ప్రతిఫలం నేడు ఏపీ రాష్ట్రానికి కేంద్రం బడ్జెట్లో గ్రామీణ ప్రాంతాలలో రోడ్లు,పట్టణ పేద ప్రజల గృహ నిర్మాణాలు లభిస్తున్న ప్రాధాన్యతే తార్కాణం అని ఆయన పేర్కొన్నారు.

## ఉత్తమ సేవలతోనే ఉపాధ్యాయులకు గుర్తింపు

రాయచోటి, మేజర్ న్యూస్ : ఉత్తమ సేవలతోనే ఉపాధ్యాయులకు సమాజంలో గుర్తింపు లభిస్తుందని మండల విద్యాశాఖాధికారి శ్రీనివాసులు అన్నారు. సంబేపల్లి మండలం మోటకట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం ఉదయం సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు నాగిరెడ్డి పదవి విరమణ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సన్మాన సభను ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంఈఓ మాట్లాడుతూ విద్యాపరంగా, సామాజికపరంగా ఉత్తమ సేవలు అందించినప్పుడే ఉపాధ్యాయులకు సమాజంలో గుర్తింపు లభిస్తుందన్నారు. ప్రస్తుత ఉపాధ్యాయులు మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులకు సామాజిక స్పృహ,శాస్త్రీయత గురించి నేర్పించాలన్నారు. ప్రస్తుతం పదవి విరమణ చెందిన నాగిరెడ్డి తమ బాధ్యతను ఏమాత్రం విస్మరించకుండా, ఏ పాఠశాలలో పనిచేస్తున్నా విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పెంపొందించడంలో, పాఠశాలల అభివృద్ధికి విశేష కృషి చేయడంలో, పలు సామాజిక కార్యక్రమాలలో పాల్గొనడంలో ముందంజలో ఉండడం జరిగిందన్నారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు, బంధుమిత్రులు నాగిరెడ్డిని పూల మాలలతోనూ, దుశ్యాలవులతోనూ, మెమెంటోలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా సెక్రటరీ మడితాటి నరసింహారెడ్డి, అధ్యాపకులు సహదేవరెడ్డి, డిసిఈబి కార్యదర్శి నాగముణి రెడ్డి, ప్రధానోపాధ్యాయులు శివయ్య, గ్రామ ప్రజలు, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## శ్రీ వీరభద్ర స్వామిని దర్శించుకున్న జేసి



రాయచోటి, మేజర్ న్యూస్: శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవస్థానం నందు అన్నమయ్య జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ బుధవారం నాడు స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. వీరికి ఆలయ అర్చకులు జిల్లా దేవాదాయ శాఖ అధికారి విశ్వనాథ్, ఆలయ కార్యనిర్వాణాధికారి డి.వి రమణారెడ్డి ఆలయ సంప్రదాయం ప్రకారం వీరికి విశేష పూజలు నిర్వహించినారు. దేవస్థాన అర్చక స్వాములు, స్వామి అమ్మవార్ల విశిష్టత వివరించి తీర్థప్రసాదాలు అందజేశారు.

# చుక్కలు చూపిస్తున్న టమాటా ధర



**పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్** సాధారణంగా వర్షాకాలంలో కూరగాయల ధరలు తగ్గాలి. కానీ ఈ ఏడాది మాత్రం అందుకు భిన్నంగా ఉంది. కూరగాయల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. ముఖ్యంగా అందరూ మెచ్చే టమాట ధర ఏకంగా సెంచరీ కొట్టింది. సామాన్యులకు 'టమాటా' చుక్కలు చూపిస్తోంది. కిలో ధర రూ.100 పలుకుతుండటంతో చాలా మంది టమాటాకు టాటా చెబుతున్నారు. హైదరాబాద్లో రైతు బజార్లలోనూ నిర్ణయించిన ధరకు మించి విక్రయాలు సాగిస్తున్నారని కొనుగోలుదారులు వాపోతున్నారు. కిలో రూ.51 ఉంటే రూ.70కి తగ్గకుండా అమ్ముతున్నారని.. ఇదేంటని ప్రశ్నిస్తే పుచ్చులు, మచ్చలున్న, మెత్తటి టమాటాలు తీసుకోవాలంటున్నారని వాపోతున్నారు. ఇక బహిరంగ మార్కెట్లో రూ.90 నుంచి 100 వరకు విక్రయాలు సాగిస్తుండటంతో చాలా మంది మధ్యతరగతి వినియోగదారులు అసలు టమాటాల వైపే చూడటం లేదు. ప్రతిరోజూ నగరంలో రైతుబజార్లకు 6వేల క్వింటాళ్ల టమాటాలు వచ్చేవి. తొలకరి పంట చేతికందక ప్రస్తుతం 2.5 నుంచి 3వేల క్వింటాళ్లే వస్తోంది. దీంతో డిమాండ్ పెరిగి ధర కొండెక్కిందని వ్యాపారులు అంటున్నారు. సెప్టెంబరు వరకు దిగుబడి వచ్చే పరిస్థితి లేకపోవడంతో ధరలు ఇలాగే ఉండే అవకాశముందని చెబుతున్నారు.

# రుణాలను సద్వినియోగం చేసుకోండి

## యూనియన్ బ్యాంక్ మేనేజర్ ప్రభాకర్



**చింతకొమ్మదిన్నె మేజర్ న్యూస్** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అందించే రుణా లను సద్వినియోగం చేసుకోవాలని సీఎంఆర్ పల్లె యూనియన్ బ్యాంక్ మేనేజర్ ప్రభాకర్ స్పష్టం చేశారు. బుధవారము మండల పరిధిలోని బోడెద్దుల పల్లి గ్రామంలో స్వయం సహాయక సంఘ సభ్యులతో నారి శక్తి, ముద్ర రుణాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నారీ శక్తి, ముద్ర రుణాలను పొందడమ్ తో పాటు ఆర్థిక అభివృద్ధి పొందాలన్నారు. లబ్ధిదారులు స్వయం సహాయక సంఘ సభ్యులు చిన్న చిన్న కుటీర పరిశ్రమలు పెంపొందించుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన ఆశ భావం వ్యక్తం చేశారు. ముద్ర రుణాలను లక్ష నుండి 10 లక్షల వరకు ఇచ్చేందుకు తాము సిద్ధంగా ఉన్నామని ఆయన అన్నారు. అనంతరం ఫీల్డ్ ఆఫీసర్ సాయికుమార్ మాట్లాడుతూ లబ్ధిదారులు పొందిన రుణాలను ప్రతినెలా క్రమం తప్పకుండా సకాలంలో చెల్లించి బ్యాంక్ అభివృద్ధికి, స్వయం సహాయ సంఘాల అభివృద్ధికి పాటుపడాలనిఆయన అన్నారు. అనంతరం ఆర్డీవో భవ్య మాట్లాడుతూ బ్యాంక్ అందించే రుణాల ద్వారా కుటుంబాన్ని ఆర్థిక ఇబ్బందులు లేకుండా చేసుకోవచ్చునని అన్నారు. బ్యాంకులో పొదుపు చేసుకోవడం వల్ల ఆర్థిక అభివృద్ధి పొందవచ్చునని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్పి చక్రపాణి,స్వయం సహాయక సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయ పితామహుడు అయ్యంకి వెంకటరమణయ్య జయంతి



**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్** పట్టణంలోని రామేశ్వరం బాల బాలికల గ్రంథాలయంలో బుధవారం గ్రందాలయ పితా మహుడు పద్మశ్రీ అయ్యంకి వెంకటరమణయ్య 134 వజయంతి సందర్భంగా చిత్ర పటానికి కడపజిల్లా రచయితల సంఘం కార్యదర్శి జింకా సుబ్రమణ్యం, రిటైర్డ్ హెడ్మాస్టర్ రాజశేఖర్ రాజు విచ్చేసి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ అయ్యంకి వెంకటరమణయ్య ప్రకృతి వైద్యంలో సిద్ధహస్తులన్నారు. పత్రికా సంపాదకునిగా గ్రంథాలయ సర్వస్వం పత్రికను స్థాపించారన్నారు. రాజశేఖరరాజు మాట్లాడుతూ అయ్యంకి వెంకటరమణయ్య తూర్పు గోదావరి జిల్లా కొంకుదూరు గ్రామంలో జన్మించారని, గ్రంథాలయోద్యమాన్ని విప్లవ కేంద్రంగా తీర్చిదిద్ది, అనేకగ్రంథాలయాలని స్థాపించి పద్మశ్రీ పురస్కారం అందుకున్నారన్నారు. కార్యక్రమంలో విశ్రాంత మైమానిక దళ అసిస్టెంటు ఇంజనీరు వెంకటకొండయ్య, గ్రంథాలయ రికార్డు అసిస్టెంట్ ఇంసాహెబ్ వి.బాబు శ్రీనివాసులురెడ్డి, విదార్థులు పాల్గొన్నారు.

# ఉచిత అంబులెన్స్‌ను ప్రారంభించిన జమా అతె ఇస్లామీ హింద్



**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్** స్థానిక జమా అతె ఇస్లామి హింద్ ప్రొద్దు టూరు శాఖ సంఘ సేవ విభాగ ఆధ్వర్యంలో బుధవారం జిన్నారోడ్ లోని జమా అతే కార్యలయం వద్ద ఉచిత అంబులెన్స్ ప్రారంభించారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మున్సిపల్ ఛైర్మన్ ముక్తియర్ మాట్లాడుతూ జమా అతె ఇస్లామి హింద్ సంస్థ చాలా మంచి కార్యక్రమాలు చేస్తు వస్తుందని ముఖ్యంగా కరోన టైమ్‌లో వారి సేవలు వర్ణనాతీతం అని ముమ్ముందు ఇలాంటి సేవలు మరెన్నో చేయాలని దైవాన్ని ప్రార్థిస్తున్నాని తెలిపారు. ఈ కార్యక్రమంలో హాజరైన జమాఅతె ఇస్లామి హింద్ కడప జిల్లా అధ్యక్షులు హుసెన్ అహ్మద్, మాట్లాడుతూ జమాఅతె ఇస్లామి హింద్ సంస్థ దాదాపుగా ప్రొద్దుటూరులో గత 25 సంవత్సరాల నుండి అనేక సేవ కార్య క్రమాలు చేస్తోందన్నారు. అనంతరం ముక్త్యార్ పచ్చ జెండా ఊపి అంబులెన్స్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో జమాఅతె ఇస్లామి హింద్ రాష్ట్ర సలహా మండలి సభ్యులు జనాబ్ యన్.యస్.మొహిద్దీన్, పట్టణ అధ్యక్షులు షఫివు ల్లాహ్, మీడియా కార్యదర్శి షరీఫ్, స్థానిక ప్రధాన కార్యదర్శి రహమతు ల్లాహ్, పట్టణంలోని పలు ప్రముఖులు పాల్గొన్నారు.

# మినుము పంటలో పురుగులు తెగుళ్లపై యాజమాన్య పద్ధతులు

## మండల వ్యవసాయ అధికారి జాకీర్ షరీఫ్



**కలసపాడు:మేజర్ న్యూస్:** కలసపాడు మండలంలో రైతులకు మినుము పంటలో పురుగులు తెగుళ్ల యాజమాన్యంపై రైతులకు అవగాహన కలిగిం చడమే తమ ధ్యేయమని కలసపాడు మండల వ్యవసాయ అధికారి జాకీర్ షరీఫ్ తెలిపారు. బుధవారం కలసపాడు మండల వ్యవసాయ అధికారి, రైతులతో మాట్లాడుతూ మినుము పంట 40 నుండి 60 రోజుల దశలో ఉందనీ ఇప్పుడు పంటలో పల్లాకు తెగులు, లద్దె పురుగు గమనించడం జరిగిందన్నారు. రైతులు ప్రత్యేకంగా గమనించాల్సిన విషయం తెలుసుకొని పల్లాకు పసుపుతెగులు మొక్కల ఆకులు పసుపు రంగులోకి మారుతాయి ఈ వైరస్ తెల్లదోమ ద్వారా మాత్రమే వ్యాప్తి చెందుతుంది దీని నివారణకు ఎస్సిటమా ప్రేడ్ –0. 5 గ్రా,,లేదా ఫ్లోని కామిడ్ 0.3గ్రా,,లేదా డైపెంథియు రాన్,–0. 5 మి.లీ లీటరు నీటికి కలిపి పిచికారి చేసు కోవాలి.పల్లాకు తెగులు మొక్కల ఆకులు పసుపు రంగులోకి మారుతాయి. ఈ వైరస్ తెల్లదోమ ద్వారా మాత్రమే వ్యాప్తి చెందుతుంది. లద్దె పురుగు నివారణకు క్లోరంట్రాని లిప్రోల్ – 0.3 మీ. లీ. లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకొనవలెనని రైతులకు వివరించారు.

# స్టాప్ డయేరియా పట్ల విద్యార్థులకు అవగాహన



**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్** స్థానిక అనిబిసెంట్ మునిసిపల్ హైస్కూల్, సరస్వతి విద్యా మందిరం, ప్రొద్దుటూరు నందు సీజనల్ వ్యాధులు, స్టాప్ డయేరియా గురించి విద్యార్థులకు అవగాహన సమావేశాలు ఏర్పాటు చేశారు. ఈ సమా వేశం నందు మున్సిపల్ కమీషనర్ రఘునాథ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం జూన్ నుండి నవంబర్ వరకు వర్షాకాలం కావున నీరు నిల్వ వుండటం వలన దోమలు ఎక్కువగా వృద్ధి చెందుతాయని తెలిపారు. ప్రతి శుక్రవారం డ్రై డే గా పాటించి అన్ని నీటి నిల్వలను, పాత్రలను, శుభ్రపరచి ఆరిన తర్వాత నీరు నింపు కోవాలని, నీటిలో వున్న లార్వను పారవేయించాలని, నీరు నిల్వ లేకుండా చేసుకోవాలని, దోమ తెరలు వాడాలని, జ్వరం వస్తే వెంటనే దగ్గరలోని ఆసుపత్రికి వెళ్లి రక్త పరీక్షలు చేసుకొని తగిన చికిత్స తీసుకొని ఆరోగ్యంగా వుండాలని తెలిపారు. డా బి. శివప్రసాదరెడ్డి మాట్లాడుతూ డయేరియా కేసులు ఎక్కువగా వుంటే దగ్గరలోని ఆసుపత్రికి వెళ్లాలని, తినే ప్రతి సారి చేతులు శుభ్రం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్య క్రమంలో వైద్యాధికారులు డాక్టర్ హిమబిందు, డాక్టర్ ఆలీమ్ ప్రధానోపాధ్యా యులు గురప్ప, శ్రీనివాసులు, డిపిఎం ఓ శివ శంకరయ్య, హెల్త్ ఎడ్యుకేటర్ వెంకటేశ్వర్లు,సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాసులు, శానిటరీ ఇన్స్పెక్టర్స్ సుబ్బా రాయుడు, నూర్ భాష, సిఓ సుబ్బారెడ్డి, స్కూల్ ఉపాధ్యాయులు, మున్సిపల్, సచివాలయం,వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# ఓబిలి గ్రామంలో గంగ జాతర



**పెనగలూరు , మేజర్ న్యూస్** పెనగలూరు మండల పరిధిలోని ఓబిలి గ్రామంలో శ్రీ గంగమ్మ తల్లి జాతర బుధవారం, గురువారం రెండు రోజులు అంగరంగ వైభవంగా జాతర మహోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు గ్రామస్థులు తెలియజేశారు. ఈ సందర్భంగా గ్రామ దేవతకు ప్రత్యేక పూజలు. అభిషేకాలు. మహిళలు అంబల్లు పోసి పొంగళ్ళు పెట్టి. మొక్కులు తీర్చుకున్నారు. డప్పు వాయిద్యాల నడుమ ఊరేగింపుగా బానసంచా పేలుస్తు గంగమ్మ జాతరను గత 36 సంవత్సరాల తరువాత ఘనంగా జరుపు కుంటూనము అని గ్రామ ప్రజలు, యువత చెప్పడం జరిగినది. గ్రామాన్ని గంగమ్మ తల్లి చల్లని చూపులతో సుభిక్షంగా ఉంచాలని, ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో ఎటువం టి ఇబ్బందులు లేకుండా జీవించేలా గంగమ్మ తల్లి కటాక్షం ఎల్లప్పుడూ ఉండాలని అందుకే 36 సంవత్సరాల తర్వాత గ్రామంలో గంగమ్మ జాతర నిర్వహిస్తున్నామని నిర్వాహకులు తెలియజేశారు.

# డెంగ్యూకు నివారణే ఉత్తమ రక్షణ



**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్** స్థానిక మండలంలోని గోపవరం పంచా యతీ ఆచార్ల కాలనీలో డెంగ్యూ వ్యతిరేక మాసోత్సవం సందర్భంగా సబ్ యూనిట్ అధికారి శ్రీనివాస్ పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు.ఇంటింట ఫీవర్ సర్వే లార్వా సర్వే చేసి నీరు నిల్వలున్న నీటిలో నీటి తొట్టె లలో అబేట్ పిచికారీ చేసి కాల్వలలో ఏసీఎం మందు పిచికారీ చేయడం వీధుల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లారు.ఈ సందర్భంగా మలే రియా సబ్ యూనిట్ అధికారి మాట్లాడుతూ ప్రజలు దోమకాటుకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి అని మురికి కాల్వలలో చెత్త చేదారం వేయరాదని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో హెల్త్‌సూపర్ వైజర్స్ బిఏ వరప్రసాద్ చంద్రకళ హెల్త్ అసిస్టెంట్స్ చంద్రశేఖర్ సుమలత పంచాయతీ కార్యదర్శి మహేశ్వరీ ఆశ కార్యకర్తలు రంగమ్మ నాగలక్ష్మి కళ్యాణి, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆయిల్ ఫామ్ రైతులకు లాభదాయకం

## జిల్లా ఉద్యానవన శాఖ అధికారి వెల్లడి



**చిట్వేలి మేజర్ న్యూస్** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం సాగునీరు ఆధారం ఉన్న తోటలో ఆయిల్ పామ్‌ను ఉద్యానశాఖ ద్వారా ప్రోత్సహించడం జరుగుతుంది. ఆయిల్ ఫామ్ దీర్ఘకాలిక పంట దాదాపు 30ఏళ్ల వరకు దిగుబడినిస్తుంది. నీటి వసతి సమవృద్ధిగా ఉన్న ఆయిల్ ఫామ్ తోటలోని ఖాళీ స్థలంలో మొదట మూడు సంవత్సరాలు అంతర పంటలు వేసుకుని ఆదాయం పొందవచ్చు. సువెన్ ఆగ్రో ఇండస్ట్రీస్ వారి సంయుక్త ఆధ్వర్యంలో ఆయిల్ పామ్ సాగుకు ఉద్యానశాఖ శ్రీకారం చుట్టారు. ఆయిల్ ఫామ్ మొక్కల ఖరీదుపై 100శాతం రాయితీతో హెక్టార్‌కి 125 విదేశీ మొక్కలను ఉచితంగా ఇవ్వబడును. ఎరువుల కోసం హెక్టార్ ఒక సంవత్సరానికి రూపాయలు 4589, అంతర పంటలను సాగు చేసుకునే విధంగా అదనంగా మరో రూపాయలు 5250 సబ్సిడీ అందిస్తుంది. చిట్వేల్ మండలంలో 100 ఎకరాల్లో పంట సాగు లక్ష్యంగా నిర్దేశించారు. కార్యక్రమంలో జిల్లా ఉద్యాన శాఖ అధికారి రవిచంద్ర బాబు గారు,చిట్వేల్ ఉద్యాన అధికారి ఆషియా గారు, కోడూరు ఉద్యాన అధికారి భాస్కర్ సువెన్ ఆగ్రో ఇండస్ట్రీస్ ప్రతినిధి కొండా రెడ్డి, గ్రామ ఉద్యాన సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

# రేపు రక్తదాన శిబిరం

**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్** జిల్లాలోని స్వచ్ఛంద సేవా సంస్థలు, నెహ్రూ యువ కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రక్త నాళం వారోత్సవాల్లో భాగంగా ఈనెల 26న వికసిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో టిటిడి కళ్యాణ మంటపంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తున్నామని వికసిత ఫౌండేషన్ వ్యవస్థాపకులు శూలం లక్ష్మీదేవి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రక్తం యొక్క ఆవిష్కతను తెలుసుకొని 18 ఏళ్లు నుండి 60 ఏళు మధ్యలో ఉన్నవాళ్లు 45 కేజీలు బరువు కలిగిన వాళ్లు ప్రతి ఒక్కరూ రక్తదానం చేసేందుకు 26వ తేదీ నిర్వహిస్తున్న రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేసి జయప్రదం చేయాలన్నారు. వివరాలకు 9154195061 ,9642471600 రక్తదాతలు ఈ నెంబర్లకు సంప్రదించగలరు.